సంపుటము 11, సంచిక 196

Estd 1925 Reg H 45.

గోలకొండపత్రిక

హైద్రాబాదు శనివారము 10-8-1957

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఎ.

4 పేజీలు 7 నయాపైసలు

దేశానికి హైద్రాబాద్ ఉపరాజధాని

ప్రతి ఏటా 6 వారాలు మకాంచేయడానికి రాష్ట్రపతినిర్ణయం

హైద్రాబాద్, ఆగస్టు 9

ప్రతియేడాది ఆరు వారాలపాటు బొలారంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి డా॥ ప్రసాద్ గడుపనిశ్చయించారని తెలుస్తున్నది. వచ్చే సంవత్సరం హైద్రాబాద్ మకాంకు వచ్చేటప్పుడు ఆయన తనకుటుంబాన్ని, తన ఉద్యోగుల కుటుంబాలను కూడా తెస్తారట. భారత దేశానికి హైద్రాబాద్ ఉప రాజధాని అన్న భావం వ్యాప్తి చేయడానికి యిది ఉద్దేశింపబడుతున్నది. రాష్ట్రపతి ఉద్యోగులకై 40 ఇండ్లు కట్టారు, మరో 20 కడుతున్నారు. వచ్చే యేడాది రాష్ట్రపతి భారతస్వాతంత్ర్యోత్సవాలను బెంగుళూరులో తిలకిస్తారట.

కేటలాగు సలహా ఉచితం
జీవితరోగ ఎండ్ రిజిస్టర్డ్
బాబ్లి
గోపాలపురం తూ॥ గోదా॥ జిల్లా
మహాపాడ
చర్మ, సుఖవ్యాధులకు చికిత్సగ్యారంటీ

స్వాతంత్ర్యసాధనలోవలె దానిరక్షణకూ యువజనులబాధ్యత

ప్రభుత్వం గైకొనే పొదుపు చర్యలు

వాటిఫలితాలపై అపుడపుడు లోకసభలో ప్రకటనలు చేయబడునని నెహ్రూహామీ

'తప్పని సరిఅయితేనే ఇక ముందు ప్రయాణాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

పరిపాలనా యంత్రాంగంలో పొదుపు చేయడానికిప్రభుత్వం తీసుకొనే చర్యలు, వాటి ఫలితాలపై అప్పుడప్పుడు లోకసభలో ప్రకటనలు చేయబడునని ప్రధాని నెహ్రూ నేడు వాగ్దానంచేశారు.

నేడు లోకసభలో 19మందిసభ్యులు సంయుక్తంగా అడిగిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ ప్రభుత్వం గైకొంటున్న పొదుపు చర్యల్ని వివరించారు. ఈపొదుపు ఉద్యమంవలనఎంతమొత్తం డబ్బుమిగులుతుందో చెప్పడంయిప్పుడే సాధ్యం కాదని ఆయనన్నారు.

ప్రభుత్వం ఒక ప్రకటన చేయడమే గాక సభ్యుల సూచనలు ప్రభుత్వానికి తెలిసేటట్లు సభలో పొదుపుచర్యలపై చర్చ జరగాలని స్పీకర్ శ్రీ మావళంకర్ అనంతశయనం అయ్యంగార్ సూచించారు. ఈ చర్చకు ప్రస్తుత సెషన్‌లో ఏరోజునైనా ఒక గంట కేటాయించగలనన్నారు. ఆ తరువాత ప్రభుత్వ ప్రకటన జరుగుతుంది. ప్రతి సెషన్‌లోనూ యిలాజరుగుతుంది.

ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో జాతీయ పొదుపు విషయమై తీసుకోగల పెద్ద చర్యలు ప్రాజక్టుల్ని వదులుకోవడం లేక మంచి రోజులు వచ్చేవరకూ వాటిని వాయిదా వేయడం అని అన్నారు. బొగ్గుగనులు, ఉక్కుశాఖ రు. 1.87 కోట్లు మిగిలేటట్లు కొన్ని ప్రాజక్టుల్ని మానుకొన్నదని ప్రధాని అన్నారు.

అయితే సమర్థత తగ్గేటట్లు పొదుపు చేయడం జరగదని ఆయనన్నారు. దానివలన వ్యర్థమయ్యేదే ఎక్కువుంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ సమర్థవంతంగా వివిధ శాఖలలో పని జరిగేటట్లు చూడాలి. దీనికి సమర్థతను కొలిచే పద్ధతి ప్రవేశపెట్టబడింది, ఈ పద్ధతి క్రమేణా అడ్మిని స్ట్రేటివ్ శాఖాధ్యాలయాలకు ప్రవేశపెట్టబడుతుంది. చాలదేశాలు ఈపద్ధతిని అవలంబిస్తున్నవి. వర్క్స్ స్టడీ పద్ధతి ఆచరణ వలన ఇంగ్లండ్‌లో సత్ఫలితాలు కలిగినవి.

వివిధ శాఖలు అధిక బడ్జెట్‌లను తయారు చేయడాన్ని నిలపడానికి ఎట్టిచర్యలు గైకొనబడుతున్నాయని శ్రీమతి తారాకేశ్వరి సిన్హా ప్రశ్నించగా దానిని నిరోధించడం సాధ్యంకాదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ దేశంలోనూ, విదేశాలలోనూ ప్రయాణ భత్యాల పేరుతో పెట్టబడుతున్న అధిక ఖర్చుల్ని తగ్గించడానికి ఎట్టి చర్యలు గైకొనబడుతున్నవని శ్రీమతి పార్వతీ కృష్ణన్ ప్రశ్నించినది. తప్పనిసరి అయితేనే ప్రయాణాలు చేయాలని ఉత్తర్వులు జారీ అయినవని, విదేశీ ప్రయాణాలపై చాల కచ్చితమైన నియమాలిప్పుడు అమలు జరపబడుతున్నవని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ ఫిరోజ్‌ఖాన్‌గాంధీ పార్లమెంట్ సెక్రటేరియట్‌లోని ఖర్చును గురించి ప్రశ్నించడానికి లేవగా దానిని గురించి సభలో ప్రస్తావించనవసరం లేదని ఆ విషయమై పరిశీలించుమని డిప్యూటీ స్పీకర్‌ను నియోగించడం జరిగిందని, ఆయన నివేదిక చేరిన తరువాత ఎట్టి చర్యలు గైకొనాలో నిర్ణయించబడుతుందనీ స్పీకర్ అన్నారు.

రష్యా పాలక వర్గంలో మార్పులు

అధ్యక్షుడుగా బుల్గానిన్, ప్రధానిగా ఝుకోవ్?

హెల్సింకి, ఆగస్టు 9

ఫిన్నిష్ వార్తా పత్రిక "హెల్సింగిన్ సనోమాత్" నేడు సోవియట్ ప్రధాని బుల్గానిన్ రిపైరవుతున్న మార్షల్ వొరోషిలావ్ స్థానంలో సోవియట్ అధ్యక్షుడు కావచ్చునని, రక్షణ మంత్రి ఝుకోవ్ ప్రధాని కావచ్చునని వ్రాసింది. అయితే ప్రధాని కమ్యూనిస్టు పార్టీ అధినేత కృశ్చేవ్ కానే ప్రధాని కాదలిస్తే అలా చేయవచ్చును. ఉప ప్రధాని మికోయన్ పేరుకూడ ఈ సందర్భంలో వినవస్తున్నది.



రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ యిటీవల హైద్రాబాద్‌లోని ప్రాంతీయ రిసెర్చి లేబరేటరీలను సందర్శించినప్పటి ఫొటో.

ఖైదీలకు శిక్ష తగ్గింపు

భారత స్వాతంత్ర్యోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన

హైద్రాబాద్, ఆగస్టు 9

భారత స్వాతంత్ర్య దశాబ్ద్యుత్సవం, తొలి సమర శతాబ్ద్యుత్సవాల సందర్భంగా యీ యేడాది ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఖైదీలకు శిక్షలు తగ్గించడానికి నిర్ణయించింది. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లోని జైళ్ళలోనే కాక ఇతర ప్రాంతాలజైళ్ళలో (అలీపురం జైలు) శిక్షలనుభవిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ ఖైదీలకు కూడా తగ్గింపు వర్తిస్తుంది.

మునుపు ప్రకటించబడిన రెమిషన్లతో కలిసి నెలవైగా ఏడాదిలోపుగా శిక్షపడిన ఖైదీలు శిక్షాకాలంలో సగం పూర్తి చేసి ఉంటే చాలు, స్వాతంత్ర్యోత్సవాల సందర్భంగా విడుదలవుతారు; అప్పటికి ఆ శిక్షా కాల వ్యవధి గడవకుంటే 2 నెలల రెమిషన్ లభించగలదు. నెలలోపు శిక్షలు పడినవారు ఆగస్టు 15 న విడుదల చేయబడుతారు. 10 సంవత్సరాలపైబడి శిక్ష అనుభవిస్తున్నవారికి సంవత్సర కాలం, 5నుండి 10 సంవత్సరాల లోపు శిక్ష అనుభవించే వారికి 6 నెలలు తగ్గింపు ఉంటుంది. అలాగా ఏడాది పైబడి ఐదేండ్లలోపునకు శిక్ష అనుభవిస్తున్న వారికి మూడు నెలల రెమిషన్ దొరుకుతుంది.

రెమిషన్ దొరకని ఖైదీలు

అలవాటు నేరస్తులు, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 106, 107, 108 109, 110 సెక్షన్ల క్రింద శిక్ష అనుభవించేవారు, పీనల్ కోడ్‌లోని 9,10, 11 అధ్యాయాలకు చెందిన నేరస్తులు, అంచగాండి నేరస్తులు, వ్యభిచార నేరస్తులు, మానభంగ నేరస్తులు, హత్యలకు సంబంధించిన ఖైదీల వర్గాలకు మాత్రం ప్రభుత్వం ప్రకటించే రెమిషన్ లభించదు.

మరణ శిక్షలు అమలు జరుపబడుతాయి గనుక 15, 16 తేదీలలో మాత్రం ఉరితీయబడరు.

రాతినుండి పెట్రోలు

జానాంజా (ఉటా), ఆగస్టు 9

మామూలుగా, ద్రవ రూపంలో ఉన్న ముడి పెట్రోలియంనుంచి కాక, ఇతర ముడి పదార్థాల నుండి ఉత్పత్తి చేసిన పెట్రోలును ప్రథమతః ఇప్పుడు కొలరాడోలోని పూటాలో పెట్రోలు వర్తకులు వ్యాపార సరళిలో అమ్మడం ప్రారంభించినట్లు "వాల్ స్ట్రీట్ జర్నల్" వ్రాసింది. రోజర్ బెనెడిక్ట్ ప్రకటించారు. బొనైట్ అనే తళతళ మెరిసే నల్లని రాతిలోంచి ఈ పెట్రోలు తీస్తున్నారు. గడ్డగట్టిన పెట్రోలియంతో కూడిన ఈ రాయి ఆ ప్రాంతంలో విశేషంగా దొరుకుతున్నది. ఈనూనె రాతిలోంచి పెద్దఎత్తున కొత్తరకం పెట్రోలు తయారుచేసి వాణిజ్యోపయోగాలకు వినియోగించడానికి ఇదే మొదలు.

జర్నలిస్టుల వేతనాల సంఘ నిర్ణయాలు

సవాలు చేస్తూ మరికొందరి పిటీషన్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

వర్కింగ్ జర్నలిస్టుల సర్వీసు నియమాల చట్టం 1955 మరియు 1957 మే 11 న ప్రచురించబడిన జర్నలిస్టుల వేతనాల సంఘ నిర్ణయాలను సవాలు చేస్తూ ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా (పి.టి.ఐ.) లిమిటెడ్, ఇండియన్ నేషనల్ ప్రెస్ లిమిటెడ్, సౌరాష్ట్ర ట్రస్టుకు చెందిన శ్రీ కె.ఎన్. దేశాయ్ మరి ఆర్గరు ట్రస్టీలు సుప్రీం కోర్టులో రిట్ పిటీషన్‌ను దాఖలుచేశారు.

రాజ్యాంగంలో గ్యారంటీ యివ్వబడినవ్యాపార స్వేచ్ఛ మున్నగుమూల హక్కులకు యివి విరుద్ధమని పిటీషనర్లు పేర్కొన్నారు.

వేతనాల బోర్డు నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో అపీలు చేసుకోవడానికి అనుమతించాలని కూడ పిటీషనర్లు కోరారు.

ఈపిటీషన్ల కూడా ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్ లిమిటెడువారి పిటీషన్‌తోసహా ఆగస్టు 26వ తేదిన సుప్రీం కోర్టు విచారించవచ్చు.

గమనిక

నేడు రాఖీ పౌర్ణమి సందర్భంగా మా కార్యాలయమునకు సెలవు. కావున రేపటిగోలకొండ పత్రిక వెలువడదు.

మేనేజరు
గోలకొండ పత్రిక

విశాఖపట్టణం రేవు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

1957 జూలై 15వ తేదీలలో అంతమైనపక్షంలో విశాఖపట్టణం రేవులోని ఎగుమతులు, దిగుమతుల మొత్తం 82,040 టన్నులు. పైమొత్తంలో ముడిఖనిజాల ఎగుమతులు 86,058టన్నులు. అంతకు ముందు పక్షంలో 81, 112 టన్నుల ముడిఖనిజాలు ఎగుమతి అయ్యాయి దిగుమతుల మొత్తం 86,343 టన్నులు. వీటిలో ఆహార ధాన్యాలు 12,024 టన్నులు ఖిలాయ్ ఉక్కుఫ్యాక్టరీ పరికరాలు 2,860టన్నులు. యితరవస్తువులు 1700 టన్నులు. ఈపక్షంలో 19 నౌకలు విశాఖపట్టణం రేవుకు వచ్చాయి.

స్వజాతి ప్రజోద్ధరణకై ప్రణాళికల విజయానికితోడ్పడాలి

యువజన కాంగ్రెసు ఉత్సవ సభలోగోపాలరెడ్డిఅల్లూరిగార్ల ఉద్బోధ

హైద్రాబాద్, ఆగస్టు 9

"భవిష్యత్తులో దేశ ప్రగతి కార్యక్రమాలన్నింటి నిర్వహణ బాధ్యతా యువజనులమీదనే ఉంటుంది. ఆ బాధ్యతా నిర్వహణకు అనువైన శక్తి సామర్థ్యాలను సంపాదించాలి" అని రాష్ట్రార్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి యీ సాయంత్రం గాంధీభవన్ ఆడిటోరియంలో జరిగిన యువజన కాంగ్రెసు దినోత్సవ సభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు. పంచవర్ష ప్రణాళికా విజయానికి హృదయపూర్వకంగా కృషి చేయండని ఆయన యువజనులను కోరారు.

ఈవేళ ఆంధ్ర ప్రదేశ్ యువజన కాంగ్రెసు ఉత్సవాల సందర్భంగా యీ సభ జరిగింది. వారం రోజులు సాగే యీ ఉత్సవ కార్యక్రమాలు నేటి ఉదయం గాంధీభవన్‌లో ఎ. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు పతాకోత్సవం జరుపడంతో ప్రారంభమయ్యాయి. వారం దినాలు గోష్ఠులు, వక్తృత్వ పోటీలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి.

ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి తమ ప్రసంగంలో స్వాతంత్ర్య సమరమందు యువజనులు నిర్వహించిన పాత్రనుజ్ఞప్తికి తెచ్చారు. నేడు ఆగస్టు 9. 1942 లో యిదే దినాన క్విట్ఇండియా ఉద్యమం ప్రారంభింపబడింది. ఆ ఉద్యమ ప్రభావమే 1947 లో భారత స్వాతంత్ర్య ప్రాప్తి, అప్పట్లో యువజనులెంతో ముందంజవేసి పని చేశారు. ఈనాడు కూడా మన ప్రణాళికల సమగ్ర విజయానికి యువజనులతోడ్పాటు అవసరం. యువజనులు నేటి సమస్యలను సరైన దృక్పథంతో అవగాహన చేసుకొని దేశాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు తోడ్పడగలరని ఆశిస్తున్నాను అని శ్రీ గోపాలరెడ్డి ప్రసంగించారు.

ఎ. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుకూడా ప్రసంగిస్తూ యీనాటి సమస్యలను తుణ్ణంగా అవగతం చేసుకొని జాత్యభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా యువజనులనుద్బోధించారు. యువజనులు భారతసేవక సమాజంవంటి సంస్థలలో చేరి నవభారతనిర్మాణానికిచేయూతనివ్వాలని ఆయన కోరారు. స్వాతంత్ర్య ప్రాప్తితో దేశభక్తికి నిర్వచనంకూడా మారింది. ఒకప్పుడు దేశం దాస్యభారంతో క్రుంగుతున్న రోజుల్లోప్రభుత్వాన్ని ఎదిర్చడమే దేశభక్తిగా పరిగణించబడింది. ఈనాడు దేశం మనది. మనమే పాలకులం. దేశాన్ని మనం కన్నకలల కనుగుణంగా రూపొందించుకోడానికి శాయశక్తుల కృషి చేయవలసినవారమూ మనమే. అందువల్ల యీనాడు దేశభక్తికిని దర్శనం స్వజాతి

(4 వ పేజీ చూడుడు)

నాగార్జునకొండను దర్శించి రాష్ట్రపతి కేరళ ప్రయాణం

విజయవుర, ఆగస్టు 9

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ యీవేళ నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎడమ ప్రక్కన విడిదిచేసి ఆరు గంటలపాటు డాం నిర్మాణ కార్యక్రమాలను, అక్కడ త్రవ్వకాల బయల్పడిన ప్రాచీనాంధ్ర సామ్రాజ్య శిల్ప శిథిలావశేషాలను సందర్శించారు. రివర్ వ్యూ రెస్ట్ హౌస్‌లో సాయింత్రం అల్పాహార విందు అనంతరం ఆయన ప్రత్యేక రైలులో మాచెర్లనుండి బెజవాడ మీదుగా త్రివేంద్రం ప్రయాణమై వెళ్లారు. రాష్ట్రపతి యీయేడు స్వాతంత్ర్యోత్సవాలను కేరళలో తిలకిస్తారు.

రాష్ట్రపతి యీ ఉదయం 9-30 లకు మాచెర్ల స్టేషన్ చేరుకొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, చీఫ్ ఇంజనీర్ జాఫరలీ, ఐ. జి. పి. శ్రీ ఎ.కె.కె. నంబియార్, ఇతర ప్రముఖ అధికారులు, అనధికారులు రాష్ట్రపతికి స్టేషన్‌లో స్వాగతమిచ్చారు.

ఉదయం 10-30 లకు బయలుదేరి రాష్ట్రపతి కాలువ త్రవ్వకం పనులను పరిశీలించే నిమిత్తం నాగార్జున కొండకు వెళ్ళారు. ఆయన ఇక్కడ చాల సేపు నాగార్జున మ్యూజియంలో గడిపారు. త్రవ్వకాల్లో బయల్పడిన శిల్ప శిథిలాలను శ్రద్ధతో ఆయన పరిశీలించి వివరాలు తెలుసుకొన్నారు. మ్యూజియం సూపరింటెండెంటు డా॥ రాయప్రోలు సుబ్రహ్మణ్యం, భారత ప్రభుత్వం పురావస్తుశాఖ జాయింట్ డైరెక్టరు జనరల్ శ్రీ టి. ఎన్. రాంచందర్‌లు రాష్ట్రపతికి మ్యూజియం వివరాలను సేకరించిన శిల్పాలను గురించి విపులీకరించారు.

నాగార్జున కొండ ప్రఖ్యాత మహాయాన బౌద్ధాచార్యుడు మాధ్యమిక వాద ప్రతిష్ఠాపకుడైన నాగార్జునుని నాటి బౌద్ధ స్తూప విహారాలతో కూడిన స్థలం. ఇప్పుడు యీ శిథిలాలతో ఏర్పాటైన మ్యూజియంలో 600 పెద్ద శిల్పాలు, 400 చిన్న శిల్పాలు ఉన్నాయి. ఈ కొండ మొదట మునుపు బౌద్ధ విశ్వవిద్యాలయం ఉన్నట్లు చెప్పబడే స్థలాన్నికూడా రాష్ట్రపతి సందర్శించారు. రాష్ట్రపతి అశ్వత్థమ, వాన్ని, పుష్పభద్ర, కార్తికేయ దేవాలయాలను కూడా సందర్శించారు.

రాష్ట్రపతి నాగార్జున సాగర్ ప్రాజెక్టు పనిని నేడు పరిశీలించినప్పుడు నిర్ణీత కార్యక్రమం ప్రకారం పని జరుగుతున్నదనీ, 1959 జులైనాటికి ప్రాజెక్టు పూర్తవుతుందనీ తెలుపబడింది. 1200 ఎకరాలతీరా ఇప్పటికి త్రవ్వబడింది. మరో 1500 ఎకరాల ప్రాంతం త్రవ్వవలసి ఉంది. ఈ త్రవ్వకాల్లో పుష్పభద్ర, అశ్వమేధ యజ్ఞవాటికలు, కార్తికేయ దేవాలయం, ఇక్ష్వాకు రాజ ప్రాసాదాలు బయటపడ్డాయి. 1500 కార్మికులు ఇక్కడ పనిచేస్తున్నారు. మ్యూజియం ఏర్పాటు చేయబడిన నాగార్జున కొండ మీదికి రోడ్డు నిర్మింపబడింది. 1954 అక్టోబరులో చేపట్టబడిన ప్రాజెక్టు పనికై ఇప్పటికి 12 లక్షలు వ్యయమైంది. మరో 14 లక్షలు ఖర్చుఅవుతుంది. (ఎ. ఎన్. ఎస్)

భూగోళం తెలియని పాకిస్తాన్ ప్రధాని!

పంజాబ్ నదులన్నీ కాశ్మీర్‌లో పుట్టినవని అనుకొంటున్నాడట: నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 9

పాకిస్తాన్ ప్రపంచ బ్యాంక్ ప్రతిపాదనల్ని ఆమోదించినట్లు వెలువడిన ప్రకటన అనంతరం కాలువనీటి వివాదం యిటీవల పరిస్థితిపై నేడు లోకసభలో శ్రీ బి. సి. ఘోష్ అడిగిన ప్రశ్నకు ప్రధాని నెహ్రూ సమాధాన మిస్తూ యీ సమస్యలోని యిబ్బందులన్నీ తొలగిపోలేదన్నారు. ప్రపంచ బ్యాంక్ ప్రతిపాదనలలో కొన్నిటిని ఆమోదించడంతో బాటు వాటితో కూడియున్న మరికొన్ని యితర అంశాల్నికూడ పరిశీలించవలసి ఉంది.

నెహ్రూ ఇలా అన్నారు: "ప్రసంగాలలో వచ్చిన చిక్కేమిటంటే పాకిస్తాన్ ప్రధాని మన భౌగోళిక విజ్ఞానాన్ని అంగీకరించకపోవడం (నవ్వులు) ఇది చాల అసాధారణమైన విషయం. చాల నదులు కాశ్మీరులో పుట్టినవని పాకిస్తాన్ ప్రధాని అంటారు. జీలం నదితప్ప మిగిలిన వన్నీ టిబెట్, ఇండియాలలో పుట్టినవే. అసలు హిమాలయాలు ఎక్కడున్నవో ఆయనకు సరిగా తెలియదని కొన్ని ప్రకటనలు సూచిస్తున్నవి."

ఇంతకుముందు విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మి మీనన్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ పాకిస్తాన్ ప్రధాని తన యిటీవలి అమెరికా పర్యటనలో చేసిన ప్రసంగాలు- ముఖ్యంగా కాశ్మీర్ మరియు కాలువనీటి సమస్యలపై చేసిన ప్రకటనలు- సత్యదూరమైన వన్నారు.

పశ్చిమ జర్మనీతో కూడ స్నేహంగా ఉండాలని కోరిక

శ్రీ కృశ్చేవ్ ప్రసంగం

బెర్లిన్, ఆగస్టు 9

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ కృశ్చేవ్ తూర్పు జర్మనీ పార్లమెంటు ముందు మాట్లాడుతూ సోవియట్ రష్యాకు, తూర్పు జర్మనీ రిపబ్లిక్‌కూ మధ్యగల స్నేహ సంబంధాల పట్ల సంతృప్తిని ప్రకటించారు. అయితే మొత్తం జర్మనీ ప్రజలందరితోనూ స్నేహసంబంధాలుండాలని తాను వాంఛిస్తున్నానని అయనన్నారు.

అధికార పర్యటననిమిత్తం యిక్కడికివచ్చిన కృశ్చేవ్ పశ్చిమ జర్మనీతో కూడ రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల్ని కలిగి ఉండాలని సోవియట్ రష్యా కోరుతున్నదనీ, కాని పశ్చిమ జర్మనీ ప్రభుత్వానికి అట్టికోరిక లేదనీ అయనన్నారు.

తూర్పు జర్మనీ ప్రత్యేకంగా లేదనీ, మహోన్నతమైన సోషలిస్టు కుటుంబంలో అది భాగమనీ అయనన్నారు.

ఉభయ జర్మనీల ఏకీకరణను ఉద్దేశించి రాయబారాలు జరపబడాలని అయనన్నారు. పశ్చిమ జర్మనీ ఎన్నికల ఉద్యమంలో రష్యా జోక్యం కలిగించుకొంటుందనే ఆరోపణలలో అర్థంలేదని అయనన్నారు.

5 కేంద్రములు
పరిశుభ్రమైన దివ్యౌషధములు.
సరసమైన ధరలు - త్వరితమైన సర్వీస్ - నమ్మకమైన డిస్పెన్సింగ్‌కు ప్రఖ్యాతి చెందినవి.
GUPTA ABID ROAD, HYD. PHONE: 5356
OM CHARKAMAN, HYD PHONE: 5848
ROYAL AFZULGUNJ, HYD. PHONE: 4383 SULTAN BAZAR, HYD. PHONE: 4977
AMAR STATION RD. SEC'BAD PHONE: 6821
MEDICAL HALLS
A.A

ACCURATE DISPENSING
GANESH MEDICAL HALL
Sultan Bazar, Hyderabad
PHONE: 54405

FOR FIRST CLASS DRY CLEANING
Remember
Fashions
ELECTRIC DRY-CLEANERS

కేరళ విద్యా బిల్లును కేంద్రంఆమోదించలేదు

లోకసభలో పంత్ వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు, 9

పాఠశాలల్ని ప్రభుత్వం తీసుకోవడానికి ఉద్దేశించిన కేరళ విద్యాబిల్లు 1957ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదని హోంమంత్రి పండిట్ గోవింద వల్లభ్‌పంత్ నిన్న లోకసభలో చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం ఆబిల్లు విషయమై కొన్ని సూచనల్ని చేసిందనీ, అందు కొన్నిటిని కేరళ ప్రభుత్వం ఆమోదించినదనీ, మిగిలినవాటిని ఆమోదించలేదనీ పంత్ అన్నారు.

రాధారమణ్, మనియన్‌గడం, సిద్దయ్య సమష్టిగా అడిగిన ప్రశ్నకు జవాబిస్తున్న హోంమంత్రి రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని బిల్లుల విషయంలోనూ కేంద్రాన్ని సంప్రతిస్తాయన్నారు. రాష్ట్రపతిదాన్ని పరిశీలించడానికిగాను రాజ్యాంగ అంశాల్ని గమనించి వ్యవహరించవలసి ఉంటుందని ఆయనన్నారు.

ఎయిడెడ్ మరియు రికగ్నయిజ్డు పాఠశాలల్ని తీసుకొని నష్టపరిహారం చెల్లించడానికి కేరళ విద్యాబిల్లు ఉద్దేశిస్తున్నది. కేరళ ప్రభుత్వం నియమాల ప్రకారం ముసాయిదా బిల్లులోని అంశాలపై కేంద్రాన్ని సంప్రతించినది. కేంద్రం తనఅభిప్రాయాల్ని తెలిపింది.

ప్రయివేటు పాఠశాలల్ని నడుపుకొనే ప్రాథమిక హక్కుకే ఈ బిల్లు విరుద్ధమైనందున కేంద్ర ప్రభుత్వం బిల్లును వ్యతిరేకిస్తుందా అని రాధారమణ్ ప్రశ్నించగా "మా అభిప్రాయాల్ని కేరళ ప్రభుత్వానికి తెలియజేశాం" అని ఆయనన్నారు.

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియపరచడమేమనగా వరంగల్ రామన్నపేటలో ఇంటి నెం॥ 12 గల 708 దానిని సీతారత్నమ్మ అను వ్యక్తిపై ఇంటితో ఏవిధమైన సంబంధము వహక్కులేకుండ ఇతరులకు తనే వారసుదారును మరియు హక్కుదారును అని అమ్ముటకు ప్రయత్నించుచున్నది. సదరు ఇంటి యజమానిని నేనును మరియు నా భర్త దాదాపు 20 సంవత్సరముల నుండి యాజమాన్యపు హక్కు కలిగి కాపురముండినాము. ఇట్టి ఇల్లు సదరు సీతారత్నమ్మ తాను స్వయంగా గాని లేక ఇతరులచేగాని విక్రయించుటకు మరియు తాకట్టు పెట్టుటకు హక్కు కలిగిలేదు. దీనిపై గూడ యెవరేగాని ఇల్లును కొనినను లేక తాకట్టు వ ఇతర రూపకముగా ముంతకిల్ చేయించుకొన్న చెల్లనేరదు. అట్టివానికగు సర్వబాబితాన్యవహారములకు గురికాగలరు.

ఇట్లు

చిటుమళ్ల అనంతలక్ష్మి భర్త సుదర్శనము

రామన్నపేట, వరంగల్.

హబ్ కబ్

పిల్లల సర్వరోగ నివారిణి సీసా; 0-6-0.

వాడు పద్ధతి, సీసాలో పంపబడును.

అన్ని మందుల షాపులలోను దొరుకును.

దేశీ దవాఖాన

ఫోన్: 4984.

మోజంజాహీ మార్కెట్

హైదరాబాద్-1.

మదీనదర్‌బార్ అగర్‌బత్తి

రిజిస్టర్డ్

అన్నిరకముల బత్తిలకంటె శ్రేష్ఠమైనది

హేవళంబి సం॥ శ్రావణ శు॥ పూర్ణిమ
సా. 6-38 శ్రీవ. సా. 4-36
రా. వ. 9-4 మొ; 10-51 వరకు.
రాఖీపున్నమ- సర్వేషాం ఉపాకర్మ, హయగ్రీవోత్పత్తి. అవణిఅవట్టం.
శాలివాహన శకం: (19-5-1879)
1957 ఆగస్టు 10 శనివారము.

హేవళంబి సం॥ శ్రావణ బ॥ పాడ్యమి
రా. 8-58 ధని. రా. 7-24
తె. వ. 8-29 మొ; 5-17 వరకు.
అశూన్య శయనవ్రతం,
శాలివాహన శకం: (20-5-1879)
1957 ఆగస్టు 11 ఆదివారము.

పేదలు: పరివర్తన

మన జీవనం పరివర్తన గావలెను. సమాజంలోని మానవులంతా పరివర్తనను పొందవలెను; ఒక్క భూస్వాములేగాదు. మన కమ్యూనిస్టు సోదరుల ఆలోచన యిట్లుంటుంది: "కలిమిగలవారినుంచి తీసి పేదలకియ్యవలెను. దయకు పాత్రులైనవారు పేదలు" కాని యీ దృష్టిని నేను అంగీకరించను. పేదలు మధ్యమ వర్గీయులుకూడా త్యాగంజేసి సామాజిక క్రాంతిలో పాల్గొనవలెనని నా మతం. అందరికీ యీ క్రాంతి ఒక సాధన గావలెను. మన యింటి నుంచి వెళ్ళి విత్తనాలు భూమిలో పడితేగదా పంటపండేది! త్యాగరూపియైన విత్తనాన్ని చల్లండి లక్ష్మి ఉత్పన్నమవుతుంది. పేదలకు లక్ష్మితో పని లేదా? కావలెనంటే వారూ త్యాగం చేయవలెను. కాని వారికి ఇంకో విధంగా పాఠాలు నేర్పించారు: "మీరు పేదలు, అడగండి! దయాభిక్షను కోరండి లేకుంటే బలాత్కారముగా లాగుకొనండి! ఈ పద్ధతి నాకు సమ్మతంకాదు. పేదలు సైతము త్యాగులు కావలెను. అందువల్ల జనించిన నైతికశక్తి అందర్నీ మార్పుజేస్తుంది.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1957 ఆగస్టు 10
శనివారం

హిందీ వ్యాప్తి

ఈవారము జరిగిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమి ప్రారంభోత్సవ సందర్భమున రాష్ట్రపతి రాజేంద్రబాబు దేశీయ భాషలనుగూర్చి ప్రస్తావించి, విదేశభాషలలో వ్యవహారాలు ఇంకను ఎక్కువకాలము జరుగకూడదని రాష్ట్రపతి తమ ప్రసంగములో వెల్లడిచేసియున్నారు. ఇది నిర్వివాదాస్పదమైన సంగతి. స్వతంత్ర దేశములో పరదేశ భాషద్వారా (విశేషించి ఆ దేశము ఇటీవలవరకు తన సామ్రాజ్య తత్వముక్రింద మనను అణచివేసినప్పుడు) మన వ్యవహారాలు జరుపుకొనవలసిన పరిస్థితి అభిలషణీయము కాజాలదు.

మన దేశము యొక్క అధికారభాషగా హిందీ నిర్ణయింపబడినది. ఈ నిర్ణయము రాజ్యాంగ పరిషత్తు గావించియున్నది. హిందీ భాష అధికారభాష యగుటకుకూడ యెవరికి ఎటువంటి ఆక్షేపణ ఉండజాలదు. హిందీ భాషావ్యాప్తి ఉద్యమము మన దేశానికి స్వాతంత్ర్యము రాకపూర్వమే ప్రారంభింపబడియుండెను. గాంధీజీ నిర్మాణ కార్యక్రమమునందు హిందీ భాషావ్యాప్తి చేరియుండెను. ఆ రోజులలో భారతదేశము నందలి వివిధ ప్రాంతాల ప్రజలు హిందీని మిక్కిలి మక్కువతో నేర్చుకొనుచుండిరి. దక్షిణ దేశమున శ్రీ రాజగోపాలచారి వంటి పెద్దలు హిందీ భాషా వ్యాప్తికి విశేషకృషి గావించియున్నారు. రాష్ట్రపతి తమ ప్రసంగములో హిందీ భాషా వ్యాప్తికి ఆంధ్రులెన్నడు విముఖులు గారని తెలిపియున్నారు. హిందీ భాష నేర్చుకొనుటకై ఆంధ్ర దేశములో ప్రశంసనీయమైన కృషి జరిగినది.

ఈ మధ్య దేశములో హిందీ భాషా వికాసమును గురించి కొంత అసంతృప్తి ప్రబలుచున్నది. ఈ అసంతృప్తికి కారణము హిందీ మాతృభాషగా కలిగినవారి వైఖరియే. ఇతర భాషలు మాట్లాడువారెవరును హిందీభాషకు వ్యతిరేకులు కారు. హిందీ భాషా వ్యాప్తికి, హిందీ మాతృభాషగాగలిగిన కొందరి సంకుచితవైఖరి హాని కలిగించుచున్నది. పంజాబులో జరుగుచున్న హిందీఆందోళన ఇందుకు మంచి నిదర్శనముగా నున్నది. ఇటువంటిఆందోళనలవలన హిందీ భాషకే అపకారము జరుగుచున్నది. దేశములో యితర భాషలుకూడ కలవనియు, వానికి సంపన్నమైన సాహిత్యము కలదనియు, వానిలో నుండి హిందీ భాష గ్రహించవలసినదికూడ కొంత కలదనియు హిందీ భాషీయులు గుర్తించకపోవుట విచారకరము. హిందీభాషీయుల మనస్తత్వములో మార్పు రావలయును. ఈనాడు హిందీభాషా వ్యాప్తికి అన్నిటికన్న ముఖ్యమైనది యీమార్పే.

హిందీ భాషలో సిద్ధము చేయబడుచున్న పదజాలము గూర్చి మేము బహు పర్యాయములు ప్రస్తావించియున్నాము. "తండుల శాస్త్రి" వంటి పదాలను యెన్నియో ఉదాహరణములుగా మేము పేర్కొనియున్నాము. హైద్రాబాదులో పోలీసు చర్యకు పూర్వము అప్పటి ప్రభుత్వము ఉర్దూ భాషలో సిద్ధముచేయించిన పదజాలము ఈ సందర్భమున మారుజ్ఞప్తికి వచ్చుచున్నది. ఆనాటి పదజాలమువలన ఉర్దూ భాషా వ్యాప్తికి ఉపకారము జరుగలేదు. ఈనాడు సిద్ధము చేయబడుచున్న పదజాలమువలన హిందీ భాషా వ్యాప్తికి ఉపయోగము కలుగునని చెప్పుటకు వీలులేదు. హిందీ భాషీయులు యీ సత్యమును గమనించి తమ వైఖరిలో మార్పును తెచ్చుకోవలెను.

మన దేశములో హిందీ భాషకన్న యెక్కువ వయస్సు కలిగిన భాషలు కలవు. వానిలో హిందీభాషకన్న యెక్కువ విశాలమైన వాఙ్మయముకలదు. ఈ భాషలలో ఆధునిక అవసరాలకు ఉపయుక్తముకాగల పదజాలము చాలకలదు. ఈనాడు క్రొత్తగా పదజాలమును నిర్మించుకొనుటకు బదులుగా వివిధదేశభాషలలోని ఉపయుక్తమగు పదజాలము స్వీకరించుటకు హిందీ భాషీయులు వెనుకాడరాదు. ఇందుకు అనుకూలమైన వాతావరణము దేశములో కలుగజేయబడి హిందీ భాష యొక్క సక్రమ వాప్తికి హిందీ భాషీయులతోపాటు ఇతర భాషలను మాట్లాడువారుకూడ భాగస్వాములుగానుండు పరిస్థితిని కూడ యేర్పాటుచేయుట అవసరము.

ప్రజలు బాధ్యతతో ప్రణాళికను నిర్వహించాలి

విద్వద్గోష్ఠిలో మంత్రి శ్రీ వి. బి. రాజు విజ్ఞప్తి

హైద్రాబాదు, ఆగస్టు 9

ప్లానింగు అభివృద్ధి శాఖా మంత్రి శ్రీ వి. బి. రాజు వికారాబాదులో సమాజాభివృద్ధిపై హైదరాబాదుజిల్లా తొలి విద్వద్గోష్ఠికి ప్రారంభోత్సవం చేశారు. పంచవర్ష ప్రణాళికలో ఉత్పత్తికి సంబంధించిన అంశాలపై యేకాగ్రతతో పనిచేయాలని అధికార, అనధికారులకు ఆ సందర్భంలో ఆయన విజ్ఞప్తిచేశారు. ప్రజల నిత్యజీవితావసరాలు లభించని గ్రామాలలో కమ్యూనిటీ హాలులు మున్నగునవి కావాలని కోరడం న్యాయం కాదన్నారు.

ఈ విద్వద్గోష్ఠిలో యించుమించు 500 మంది అధికార, అనధికార ప్రతినిధులు పాల్గొన్నారు. హోంమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, సహకార సంఘాల రిజిస్ట్రారు, వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరు, కొందరు శాసనసభ్యులు, పౌరులలో ప్రముఖులు. హైదరాబాదుజిల్లా కలెక్టరు యీ విద్వద్గోష్ఠికి అధ్యక్షత వహించారు.

ఇండియా పంచవర్ష ప్రణాళిక, సమాజాభివృద్ధి కార్యక్రమం ప్రపంచంలోకెల్లా అద్వితీయమైనవని సంఘములో విభిన్న వర్గాల మధ్య వ్యత్యాసము తొలగించడమే దీని ప్రధాన ఆశయమని తన ప్రారంభోపన్యాసములో అభివృద్ధిశాఖామాత్యులు పేర్కొన్నారు. ఒక పథకాన్నమనరించి దేశ ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుకోడంలో విభిన్న రాజకీయ వర్గాలలో అభిప్రాయ భేదాలు లేవని ప్రజలు యీ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టే దేశాధ్యక్షయాన్ని సాధించాలని ఆయన అన్నారు.

స్వాతంత్ర్య సముపార్జనతో వ్యష్టి ప్రాధాన్యత స్థానంలో సమష్టి ప్రాధాన్యత స్థిరపడిందని, పూర్వం పశేలు, పట్వారీలు చేసేపనిని నేడు పంచాయతీలు చేయాలని ఆయన చెప్పారు. పంచవర్ష ప్రణాళిక ప్రజల ప్రణాళిక అనీ, కనుక దానిని ప్రజలే నిర్వహించాలనీ అందుకు పంచాయతీలు మిక్కిలి తగివున్నవనీ ఆయనఅన్నారు. ప్రభుత్వం పథకాలను వేసి డబ్బును కేటాయిస్తుందని మిగిలినపనిని ప్రజలే చేయాలని ఆయన అన్నారు. ఉద్యోగులు యీ ప్రణాళిక ఆశయాలను ప్రజలకువివరించి తెప్పాలన్నారు

జిల్లా అవసరాలు;

హైదరాబాదు జిల్లా అభివృద్ధికై అక్కడవున్న చెరువులను, యితర సాగు నీటివనరులను మరమ్మతుచేయాలనీ, కుటీర పరిశ్రమలను ప్రారంభించాలనీ ఆయన చెప్పారు.

తరువాత హోంమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి మాట్లాడుతూ హైదరాబాదుజిల్లా రైతులకు కావలసిన సాగు నీటి సౌకర్యాలు, చెరువులు, ఉత్తమ విత్తనాల సప్లయి, పశువుల రక్షణ పంటల తెగుళ్ల నివారణ మున్నగు ప్రాథమికావసరాలనుగురించి చెప్పారు. ఇక్కడ యేరకం ప్రాజెక్టు నిర్మాణానికి అవకాశం లేనందున మరొకచోట ఉత్పత్తి అయిన విద్యుచ్ఛక్తిని యిక్కడకు సప్లయి చేయాలన్నారు. పోలీసుచర్యకు పూర్వం హైదరాబాదు జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు లేవని చెబుతూ వెనుకబడిన ఆ జిల్లా అభివృద్ధికై ప్రభుత్వం సర్వవిధాలా యత్నించాలన్నారు.

వివిధ విషయాలపై చర్చలకు ఆ సమావేశం 9 గ్రూపులుగా విడిపోవడానికి పూర్వం అభివృద్ధి శాఖామాత్యులు యీ విద్వద్గోష్ఠి సందర్భంలో యేర్పాటు చేయబడిన ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

సాయంకాలం జానపదగీత,నృత్యాలతో కూడిన వినోద కార్యక్రమం యేర్పాటు చేయబడింది. రాత్రిసమాచార పౌర సంబంధముల శాఖ, వ్యవసాయ, ప్రజారోగ్య శాఖలు ఫిలింప్రదర్శనలు యేర్పాటు చేశాయి.

ఆమరునాడు ఉదయం అధనపు అభివృద్ధికమిషనర్లు,ప్లానింగు అభివృద్ధిశాఖ కార్యదర్శి అయిన శ్రీ సి. నరసింహం, ఐ.ఏ.ఎస్. అధ్యక్షతన గోష్ఠి సమావేశం జరిగింది. ఈ గోష్ఠిలో వ్యవసాయం, నీటిపారుదల, పశుపోషణ, మత్స్యసంపద, గ్రామీణ ఆరోగ్యం, గ్రామ పునర్నిర్మాణం, గ్రామాలలో గృహవసతి వగైరా విద్య, సాంఘిక సంక్షేమం, సహకారం, తక్కువ మొత్తాల పొదుపు మున్నగు పెక్కు విషయాలు చర్చకు వచ్చాయి. గ్రామాల అభివృద్ధికై ప్రజలు పూర్తిగా ప్రభుత్వోద్యోగులపై ఆధారపడరాదని స్వయం సహాయం ద్వారా దానిని సాధించాలని అభివృద్ధి కమిషనరు ప్రజలను ఉద్బోధించారు. విద్వద్గోష్ఠులలో ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించవచ్చుననీ ప్రజల ప్రతినిధుల అభిప్రాయాలను ఉద్యోగులు తరచి చూడాలని కూడా ఆయన చెప్పారు.

చైనాలో ఉపరాష్ట్రపతి పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1957 సెప్టెంబరు మధ్యలో పదిరోజుల పర్యటన నిమిత్తం చైనా వెళుతారు. ఆయనభార్య అస్వస్థత వలన గత సంవత్సరం తన పర్యటనను రద్దు చేసుకొన్నారు.

ఉపరాష్ట్రపతి ఇండో-చైనా రాష్ట్రాలు, మంగోలియాలలో కూడ ఆయా ప్రభుత్వాల ఆహ్వానాలపై పర్యటిస్తారు.

ఆయన సెప్టెంబరు 7న ఢిల్లీనుండి బయలుదేరివెళ్ళి ఆ మాసాంతానికి తిరిగి భారత రాజధానిచేరుకొంటారు.

ఆసుపత్రిలో షెపిలోవ్

మాస్కో, ఆగస్టు 9

సోవియట్ ప్రభుత్వ మాజీ విదేశాంగ మంత్రి షెపిలోవ్ ఆసుపత్రిలో ఉన్నాడు.

యువజనోత్సవాల సందర్భంలో యిక్కడకు వచ్చిన పత్రికా విలేఖరులు తాము ఆయనను ఆసుపత్రిలో నడుస్తుండగా చూశామన్నారు.

జిల్లా బోర్డ్ లాబిల్లు ఈమారు సెషన్‌లో

ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్ ఆగస్టు 9

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న విలేఖరుల గోష్ఠిలో దీనుగల అంశాలను గురించికూడా వివరించారు.

స్థానిక పరిపాలనాంశాలు

శాసనసభ గత సమావేశంలో ప్రతిపాదించాలనిసంకల్పించిన జిల్లాబోర్డుల బిల్లును స్థానిక సంస్థల విషయమై కేంద్రీ ఆదర్శ బిల్లు దృష్ట్యా మార్పు వచ్చే శాసనసభా సమావేశంలో ప్రతిపాదించడం జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెసు శాసనసభాపార్టీ ఈబిల్లుపై చర్చ జరిపింది. జిల్లా బోర్డులకు ఎన్నికలను జరపడరతదితరఅంశాల్ని నిర్ణయించే భారాన్ని పార్టీ మంత్రివర్గానికి అప్పగించింది. ఖర్చువిషయమే పరిశీలనలో ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లాబోర్డుల ప్రస్తుత ఆర్థికస్థితిలో అవి ఎన్నికలను నిర్వహించగలవా?అని ఆయన ప్రశ్నించారు.

వ్యక్తిగతంగా తాను ప్రభుత్వానికీ, పంచాయితీలకూ మధ్య ఎవరో ఉండాలని భావిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. మధ్యాసులో పరోక్ష ఎన్నికలు జరపబడేటట్లు కనబడుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ప్రత్యక్ష ఎన్నికలు జరుగుతాయి.

"హాకా" వ్యవహారం

ముఖ్యమంత్రి 'హాకా' (హైద్రాబాద్ వ్యవసాయ సహకార సంఘం) గురించి అడగబడిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఈవిషయాన్ని మంత్రివర్గం పరిశీలిస్తున్నదన్నారు. అది పనిచేసిన విధానంపై ఒక సాధారణమైన నివేదిక తమకు చేరిందే గాని దాని అకౌంట్లు మున్నగువాటిపై యేమీ తెలియదని ముఖ్యమంత్రి అన్నారు. ఒక స్పెషల్ ఆఫీసర్ దానిఅకౌంట్లను పరిశీలించి మంత్రివర్గానికి కచ్చితమైన నివేదికను సమర్పించాలని వ్యక్తిగతముగా తాను భావిస్తున్నానని ఆయన అన్నాడు. ఆ వివరాలు తేలే వరకూ 'హాకా' రిజిస్ట్రేషన్‌ను రద్దుచేయాలనే మంత్రివర్గం పూర్వ నిర్ణయం పెండింగులో ఉంచబడిందని ఆయన అన్నారు

జిల్లాకోక సహకార సంఘం

గీతపనివారల్ని ప్రోత్సహించడానికి జిల్లాకొక సహకార సంఘం ఉండాలనే ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదనీ, జిల్లాకొక సహకార సంఘాలకు ఎక్సయిజు కంట్రాక్టు లివ్వబడుతాయని ఒకపత్రిక ప్రకటించిన వార్త తప్పనీ ముఖ్యమంత్రి అన్నారు.

ఢిల్లీలోని ఆంధ్ర స్పోర్ట్స్ క్లబ్

శ్రీ సాదతలీఖాన్ అధ్యక్షుడుగా ఎన్నిక

న్యూఢిల్లీ, ఆగస్టు 8

బుధవారంనాడు యిక్కడ జరిగిన ఆంధ్రా స్పోర్ట్స్ వార్షిక సమావేశములో అధ్యక్షుడుగా భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీసాదతలీఖాన్, కార్యదర్శిగా శ్రీ కె.వి. గోపాలరత్నం ఎన్నికయ్యారు.

శ్రీ ఎస్. ధాత్రీధర్ కోశాధిపతిగా, శ్రీయుతులు ఎ. చక్రవర్తి, కె. ఆర్. పద్మారావు, పి. బాలకృష్ణ, ఎం. కామశాస్త్రి, ఎస్. ఎం. రంగారావు కార్యవర్గంలో సభ్యులుగాను, ఆర్. వి. ఎస్. రామారావు క్రికెట్ టీం కెప్టెన్‌గాను, సి.ఎస్. రావు, పద్మారావు వైస్ కెప్టెన్లుగాను ఎన్నికయ్యారు సి. రామసమూర్తిని కోఆప్టు చేసుకున్నారు.

శ్రీయుతులు ఎం. రంగనాథ్, గిరుమారి సూర్యం, ఎస్. ఆర్. ఎం. మూర్తిగార్లు సాంస్కృతిక సంఘంగా ఎన్నుకోబడ్డారు. (ప్రై.వి)

నేషనలిస్ట్ కాశ్మీర్ ఫ్రంట్ ఆశయాలు

రాష్ట్రపతితో ఫ్రంట్ ప్రతినిధివర్గం వివరణ

హైద్రాబాద్, ఆగస్టు 8

నేషనలిస్టు కాశ్మీర్ ఫ్రంట్ ప్రతినిధివర్గం ఒకటి అధ్యక్షుడు అబుయూసఫ్ నాయకత్వాన రాష్ట్రపతి నిలయములో రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్‌ను కలిసి హైద్రాబాదులోదత ఫ్రంట్ కార్యక్రమాలను గురించి వివరించింది. పాకిస్థాన్ ప్రభుత్వం భారతదేశాన్నిగురించి కావిస్తున్నదుష్ప్రచారాన్ని ఎదుర్కొంటూ భారతీయులు కులమతవర్గ వర్ణవిభేదం లేకుండా ఏకగ్రీవంగా కాశ్మీర్ మనభారతదేశంనుండి ఎవ్వరూ విడదీయజాలరని విశ్వసిస్తున్నట్లు తెలియజెప్పడమే ఫ్రంట్ ఆదర్శమనీ యీ ప్రతినిధివర్గం రాష్ట్రపతికి తెలియజరిచింది.

ఈ సందర్భంగా ఆగస్టు 22న ఫ్రంట్ వారు ఒక బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు కూడా రాష్ట్రపతికి వివరించబడింది. (ఎ.ఎన్.ఎస్.)

ఆంధ్రలోని బియ్యం నిల్వల సేకరణ

దక్షిణదేశంలోని కొరతప్రాంతాల అవసరాలకై భారత ప్రభుత్వంచే

హైద్రాబాదు, ఆగస్టు 9

దక్షిణ దేశములోని కొన్ని కొరత ప్రాంతాల అవసరాలకై యిటీవల అవసర కమొడిటీస్ చట్టం క్రింద ఆంధ్ర ప్రదేశ్‌లోని ముతకబియ్యం అదనపు నిల్వల్ని సేకరించాలని భారత ప్రభుత్వంనిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఈపనికై కేంద్ర ఆహార శాఖలోని డిప్యూటీ డైరెక్టరు స్పెషల్ ఆఫీసర్‌గా నియమించబడినారు. విజయవాడలో కేంద్ర కార్యాలయంగల ఈ ఆఫీసర్ ప్రస్తుతం ఈ ధాన్యసేకరణను గురించి రాష్ట్ర ఉద్యోగులతో చర్చలుజరుపుతున్నారు.

అవసర కమొడిటీస్ చట్టానికి సవరణను ఆమోదించిన తరువాత ఆహార ధాన్యాల ధరలు తగ్గగలవని భావించబడింది. కాని బియ్యం, ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం ధర దక్షిణ జోన్ ఏర్పాటు అనంతరం కూడ పెరుగుతూనే ఉంది. అందువలన అదనపు నిల్వల్ని తీసుకొని కొరత ప్రాంతాలకు యివ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినది.

ఈధాన్యం తీసుకోబోయేమిల్లర్లకు గత జూన్ 15కు ముందున్న మూడు మాసాల సరాసరి రేటుపై ధరచెల్లించబడును. ముందుగా నగదు ధరకంటె మార్కెటుధర ఎక్కువగానున్నచోట్ల నిల్వలు స్వాధీనపర్చుకోబడును.

(యు. పి. ఐ.)

శ్రీ జె. వి. పై ఎన్నికల పిటీషన్

విచారణ ఆగస్టు 29వ తేదీకి వాయిదా

హైద్రాబాదు, ఆగస్టు 9

మజ్లిస్ మాజీ న్యాయమూర్తి శ్రీ డబ్ల్యు.ఎస్. కృష్ణస్వామి నాయుడు అధ్యక్షతలో సమావేశమైన ఎన్నికల ట్రిబ్యునల్ బేగంబజార్ శాసనసభ నియోజకవర్గంలో తన నామినేషన్ పత్రాన్ని తోసివేసి ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. వి. నర్సింగరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన రిటర్నింగు ఆఫీసర్ చర్యను ప్రశ్నిస్తూ శ్రీ బద్రి విశాల్ పిట్టి (సోషలిస్టు) లిఖిత సాక్ష్యాన్ని రికార్డు చేసింది.

తాను ప్రభుత్వ కంట్రాక్టులు గల సమష్టి హిందూ కుటుంబ సభ్యుడననే కారణంతో రిటర్నింగ్ ఆఫీసర్ అక్రమంగా తన నామినేషన్‌ను తోసివేశాడని పిటిషనర్ ఆరోపించారు.

ట్రిబ్యునల్ నోటిసాక్ష్యాన్ని రికార్డు చేయడానికి ఆగస్టు 23న సమావేశమవుతుంది.

ఆసఫ్‌నగర్ నియోజక వర్గంనుండి శాసనసభకు ఎన్నికయిన ప్లానింగు మంత్రి శ్రీ వి. బి. రాజు ఎన్నిక చెల్లదని శ్రీ వందేమాతరం రామచంద్రరావు పెట్టుకొన్న పిటిషన్‌లోని కొన్ని భాగాలను తొలగించాలని కోరుతూ శ్రీ వి. బి. రాజు పెట్టుకొన్న దరఖాస్తును ట్రిబ్యునల్ 23వ తేదీన పరిశీలిస్తుంది.

శ్రీ గిరి పిటీషన్

పార్వతీపురం పార్లమెంటరీద్విసభ్య నియోజక వర్గంనుండి ఎన్నికయిన శ్రీ డి. ఎస్. దొర (సో) ఎన్నిక చెల్లనేరదని శ్రీ వి. వి. గిరి (ప్రస్తుత యు. పి. గవర్నర్) పెట్టుకొన్న పిటిషన్‌పై సాక్ష్యాన్ని రికార్డు చేయడానికి శ్రీ కృష్ణస్వామి నాయుడితో గూడిన ఎన్నికల ట్రిబ్యునల్ సెప్టెంబర్ 16వ తేదీన శ్రీకాకుళం జిల్లా సాలూరులో సమావేశమవుతుంది.

శ్రీ దొర తాను కొండదొర అనే నిమ్నజాతికి చెందిన వాడినని నామినేషన్‌పత్రం దాఖలు చేశాడని, నిజానికి అతడు ఉత్కియ కులానికి చెందినవాడనీ పిటీషనర్ పేర్కొన్నారు.

దొర రిజర్వుడు స్థానానికే పోటీ చేసినా మరో రిజర్వుడు అభ్యర్థి పోటీ బాటుజనరల్ అభ్యర్థులకంటె ఎక్కువ ఓట్లు వచ్చినందున జనరల్ స్థానానికి ఎన్నుకోబడినట్లు ప్రకటించబడినదని ప్రకటించబడినారు.

నిమ్నజాతికి అభ్యర్థికి జనరల్ స్థానంలో మాత్రమే పోటీచేయగల అర్హత కంటె అధికసాలభ్యాలు కలిగించబడినవనీ, యిదీ సమానత్వానికి వ్యతిరేకమనీ కూడ శ్రీ గిరి వాదించారు.

ది హైద్రాబాదు పాటరీస్ లిమిటెడ్

సికింద్రాబాదు.

ప్రకటన

తే॥ 6-9-1957 దీ: శుక్రవారము ఉదయము 10 గంటలకు కంపెనీ కార్యాలయము, 95-A, పార్క్‌లేన్, సికింద్రాబాదులో హైద్రాబాదు పాటరీస్ లిమిటెడ్ వారి భాగస్వాముల (షేరుహోల్డర్సు) సర్వసాధారణ సంవత్సరాంతర సమావేశము ఈ క్రింది కార్యక్రమము జరుపబడునని ఇందుమూలముగ ప్రకటింపబడినది.

(1) దివి 6-9-1956 వ తేదిన జరుపబడిన సర్వసాధారణసమితి సమావేశములో నిర్ణయింపబడిన అంశములను దృఢపరచుట.

(2) దివి 31-5-1957 తేదితో అంతమైన సంవత్సరమునకు డైరెక్టర్లు సమర్పించిన నివేదికను సరిచూసి, విమర్శించబడిన జమాఖర్చులపట్టిక, నిర్మాణ, వ్యాపార లాభనష్టములపట్టికలను గైకొని వానిని ఆమోదించుట.

(3) డైరెక్టర్ల సలహాప్రకారము వాటాధనముమీద 6 శాతము (సూటికి 6%) ప్రకారము, రాబడిపన్ను లేకుండ, లాభములు నొసగ నిర్ణయించుట.

(4) కంపెనీ యొక్క ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క 107 వ ఆర్టికల్ ప్రకారము రొటేషన్ పద్ధతిన రిటైర్ అగు ఈ క్రింద పేర్కొనబడిన డైరెక్టర్ల స్థానమున ఇద్దరు డైరెక్టర్లను ఎన్నుకొనుట. వారిద్దరు కూడ తిరిగి ఎన్నుకొనబడుటకు అర్హతగలిగి యున్నారు. వారు తిరిగి ఎన్నుకొనబడుటకు ఎన్నికలలో పోటీచేయుటకు వారి నిశ్చయమును వెల్లడించుచున్నారు.

(1) శ్రీ లక్ష్మీచంద్ చలాని.
(2) రావుబహదూర్ ఏ. జె. వీరస్వామి.

(5) జరుగు సంవత్సరమునకు ఆడిటర్లను నియమించుట వారి కీయవలసిన రుసుమును నిర్ణయించుట.

(6) అగ్రాసనాధిపతిగారిఅనుమతితో ఇతరవిషయముల నిర్ణయించుట.

సికింద్రాబాదు
తే॥ 26-7-1957 } డైరెక్టర్ల బోర్డువారి అనుమతితో ఆర్. వి. అండ్ సన్స్, మేనేజింగ్ ఏజంట్సు.

షరా:- పేర్లను ఒకరిపేరునుండి మరియొకరిపేరు మార్పు (Transfer) తేది 24-8-1957 నుండి తేది 7-9-1957 (రెండు దినములతో సహా) వరకు నిలువబడును.

పేర్లపై లాభములు, తీర్మానింపబడినచో కంపెనీ కార్యాలయములో 20-9-1957 తేదిన, ఆ తేది తర్వాత కార్యాలయము పనిచేయు ప్రతిదినము, ఉదయము 10 గంటలనుండి మధ్యాహ్నము ఒంటిగంటవరకు ఒసగబడును.

పెక్కునుండి భాగస్వాములు, (షేర్‌హోల్డర్సు) తయారై మారుగర నుండి వారి షేర్లసర్టిఫికెట్లను ఇంతవరకు తీసుకొనలేదు. వారు వారికి దరఖాస్తుచేసినకాలములో ఒసగబడిన రశీదు షేర్లు నొసగబడినట్లు తెలిపి మొదటివాయిదా షేరుధనమును చెల్లింపుమని వ్రాసినలేఖలు, రశీదులు రద్దుపరచి కంపెనీ కార్యాలయములో పొసగి వారి షేరుసర్టిఫికెట్లను తీసుకొనవార్థితులు.

కంపెనీ సభ్యులలో సమావేశమునకు హాజరై సమావేశములలో పాల్గొని తన ఓటును వినియోగించుటకు హక్కుగల ప్రతిసభ్యుడు అతనికి బదులు మరియొకవ్యక్తిని, సభ్యుడైనను సభ్యుడు కాకపోయినను, సమావేశములో తనఓటును వినియోగించుటకు నియమించవచ్చును. కాని అట్లు నియమింపబడినవ్యక్తి సమావేశములలోని చర్చలలో పాల్గొని మాటలాడుటకు అర్హుడు కాడు.

భూమి, అబ్కారీ పన్నుల బకాయల సేకరణ

త్వరిత పర్చడానికి ప్రభుత్వ కొత్తపథకం

హైద్రాబాద్, ఆగస్టు 8

రు. 10 కోట్ల వరకూగల భూమి, అబ్కారీ పన్నుల బకాయల సేకరణ ఉద్యమాన్ని ఆం

గోల్డుబార్ బహుమానము పొందుటకు కొనండి.

2 డజన్లు బెర్మ్స్ కట్టర్.
1 డజను క్వీన్స్‌బామ్.
1 డజను క్వీన్స్ గ్రైప్ వాటర్.

దర్శించండి,
1 పూరణ్ చంద్ రణ్‌చోడ్ దాస్ అండ్ సన్స్
గుల్జార్ హౌజ్. హైదరాబాద్.
2. యల్. చిమన్ లాల్
మహబూబ్ గంజ్, హైదరాబాద్.

8 వ మహత్తర వారం

28-7-57 తే. మద్రాసులో నాగేశ్వరరావు వజ్రోత్సవ సందర్భమున తీయబడిన చలనచిత్రమును చూచుటకు మంచి తరుణము. ఈ వజ్రోత్సవమునకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మద్రాసు ముఖ్యమంత్రి ప్రధాన న్యాయమూర్తి రాజమన్నారు నిర్మాత డైరెక్టర్లు మరియు ప్రముఖ నటీనటబృందము పాల్గొని నట్టి ఈ చిత్రమును తప్పక చూడండి.

చందమామ వారి

* దొంగల్లో దొర *

(తెలుగు)

నటవర్గం: జమున, నాగేశ్వరరావు, గుమ్మడి, జి. వరలక్ష్మి, రేలంగి, హెలెన్ వగైరా.

దర్శకత్వం: చంగయ్య.

సాగర్ అజంతా రాజరాజేశ్వరి
హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్.
నేడు 3 ఆటలు: 2-30, 6-0, మరియు 9-30 గం॥
(ma) నవయుగ రిలీజ్.

ప్రతిటి 50 సం॥ నుంచి ప్రఖ్యాతిచెంది 1918 ఇన్‌ఫ్లుయెంజా ఎపిడెమిక్ రోజులలో వేలమంది ప్రజలచే ఉపయోగించబడినది.
వాడండి.

కార్నిక్ ఏగ్ మిక్చర్

ఇన్‌ఫ్లుయెంజా జ్వరము కొరకు మీ కెమిస్టుల నుండి నేడే ఒక సీసా కొనండి.

తయారు చేయువారు:
కార్నిక్ బ్రదర్స్ బాంబె-4.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

11 ఆగస్టు ఆదివారం

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 కర్ణాటక సంగీత పాఠం, 7-30 షేక్ మహబూబ్: గీతావళి, 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠం, 8-45 రాధా జె. సుజీర్: భజన్, గీత్, 9-00 ఆవోబచ్చో- పిల్లల కార్యక్రమము (హిందీ). 9-45 నేటి వినోద కార్యక్రమము (హిందీ), 10-15 ప్రణాళిక ప్రగతి నివేదిక, 10-20 షేక్ మహబూబ్: గీతావళి. 10-30 పద్మాగోపాల కృష్ణన్, 11-00 సి.హెచ్. భీమశంకరరావు: ఖయాల్, 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఫిల్మ్‌గానే (భ), 12-50 మ-వా, 1-00 మరాటీ కార్యక్రమం 1-45 విరామ సంగీతం (భ), 1-50 తె-వా, 2-00 ఈవారపు విద్యార్థుల కార్యక్రమముల సమీక్ష, 2-15 ఆట విడుపు (మద్రాసు నుండి రిలే), 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 రాధా జె. సుజీర్; భజన్, గీత్, 5-45 జె.యం. డొమింగో వయొలిన్ రాగ్-మార్వ, 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ స్వాతంత్ర్య సారధి బాపూజీ, కథా కాలక్షేపం: ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ స్వాతంత్ర్య సారధి బాపూజీ కథా కాలక్షేపం, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-30 సి.హెచ్. భీమశంకరరావు: ఖయాల్, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-45 రాధా జె, సుజీర్: గీత్, భజన్, 9-00 ఆం-వా. 9-15 ఉ-వా, 9-30 రసమయి నవల, కథానిక, తారతమ్య పరిశీలన, 9-45 గీతావళి (ఎ.భ) 10-00 పద్మాగోపాలకృష్ణన్, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, దరిదాపు లేక-సావేరి (ఆది) త్యాగరాజ 6-35 ప్రసారవిశేషాలు, 6-40 భక్తి రంజని: నిలయవిద్వాంసులు (ఎ.భ) 7-00 తె.వా, 7-15 మారెళ్ళ కేశవరావు: వయొలిన్ (ఎ.భ) వి.కమలాకరరావు: మృదంగం, హిమగిరితనయే - శుద్ధధన్యాసి, దినమణివంశ - హరికాంభోజి, తుంగ తరంగే - కుంతలవరాళి, స్మరసుందరాంగుని-ఫరజ్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం. వా, 8-15 హిం. వా, 8-30 'అమరవాణి' సంస్కృత కార్యక్రమము వైదిక ప్రాతిపదికం ప్రసంగము, పిడపర్తి కృష్ణమూర్తిశాస్త్రి, సూర్యశతకమ్ మౌర - కావ్యపఠనము 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 ఎ.ఐ.ఆర్. వాద్య గోష్ఠి (మద్రాస్ నుండి రిలే) 1-30 శాస్త్రీయ సంగీతం (భ) హీరాబాయ్ బరోడేకర్, 1-40 హిం. వా, 1-50 తె. వా. 2-00 సుగమ సంగీతం (ఎ.భ), 2-15 ఆటవిడుపు (మద్రాస్ నుండి రిలే) 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 యామర్తి వరలక్ష్మి మనసా ఎటులోర్తునే- మలయ మారుతం (రూపకం) ఈవసుధ-శహాన (ఆది) పరిధానమిచ్చితే బిలహరి (ఝంప) 6-00 స్థానిక ప్రకటనలు, వాతావరణము 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము స్వతంత్ర సారధి బాపూజీ కథా కాలక్షేపం, ప్రయాగ నరసింహశాస్త్రి, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము స్వతంత్ర సారధి బాపూజీ కథా కాలక్షేపం 7-30 గీతావళి: ఎ. శ్రీనివాసన్, 7-45 సంప్రదాయ నాటకసంగీతము (ఎ.భ) బందా కనకలింగేశ్వరరావు, ఎ. పూర్ణిమ, అద్దంకి శ్రీరామమూర్తి. 8-00 యామర్తి వరలక్ష్మి, శేషాచల-వరాళి (రూపకం). కొలువైయున్నాడే రవి (ఆది), ఇంతపరాకా-నాదనామక్రియ (రూపకం) ఆనయ్య 8-30 ఢిల్లీనుండి రిలే 8-45 ఫిల్మ్‌గీతాలు (భ), 9-00 ఆం. వా. 9-15 గీతావళి; ఎ. శ్రీనివాసన్ 9-30 రసమయి నవల. కథానిక తారతమ్య పరిశీలన ప్రసంగము: ఎల్. పాండురంగరావు, 9-45 కల్పతరు-శ్రోతలు కోరిన పాటలు (రి), 10-00 అందుకూరి యజ్ఞనారాయణ శాస్త్రి: వయొలిన్ వాతాపిగణపతిం భజే-హంసధ్వని (ఆది) సీతావతే-ఖమాస్ (ఆది), మీవల్ల గుణదోష మేమి-కాపి (ఝంప) 10-30 ప్రసార సమాప్తి.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

11-8-1957 ఆదివారము నుంచి 17-8-57 శనివారమువరకు

గ్రహగతి: మేషములో కేతువు-కర్కటకములో 16 వరకు రవి-సింహంలో కుజ, బుధులు 16 నుంచి రవి 14 వరకు శుక్రుడు- కన్యలో గురుడు 14 నుంచి శుక్రుడు-తులలో రాహువు - వృశ్చికములో శని - కుంభ, మీన, మేషములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమైసుఖాంతమౌతుంది. దరిద్రదశ, వైకల్యము, భయాందోళనలు ఇనుమడించిన దుఃఖము సంప్రాప్తమౌతవి. 14 వరకుసుఖము 14 నుంచి క్లేశములు 16 వరకు లోకుల చూపులో తేలిక తనము 16 నుంచి చిత్త చాంచల్యము. 11, 12 తేదీలు మంచివి. అశ్విని - క్రయ విక్రయముల కదన లాభము 15 ఇష్టమిత్రగోష్ఠి కఠిన సంభాషణ. భరణి - నూతన వ్యాపార ప్రయత్నము 11 ఇష్టమిత్రగోష్ఠి వింత వార్తలను వినుట 15 బంధు దర్శనము మృదుమధుర పదార్థభక్షణము. కృత్తిక నూతన కార్యారంభము. 11 బంధు దర్శనము రాజవార్తా ప్రసంగములు. ఇష్టమిత్రగోష్ఠిఘన కార్యప్రయత్నము. 16 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సల్లాపము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పా.

ఈవారము లాభముతో ప్రారంభమయి వ్యయముతో అంతమౌతుంది. శుభప్రదమైన కాలము. సంపద్యోగము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని శత్రుభీతి, క్లేశము దండుగలు మోపు అవుతవి. 14 వరకు ఇనుమడించిన శుభము 14 నుంచి ఇనుమడించిన సుఖము 16 వరకు ఇనుమడించి సంపద 16 నుంచి లోకుల దృష్టిలో తేలిక తనము. 11, 12 తేదీలు మంచివి. రోహిణి - యత్నీకృత కార్య సాధనము 11 బంధుదర్శనము ధన విషయమై ప్రయత్నము, 12 ఇష్టమిత్ర గోష్ఠి కామచింత, 16 బంధు దర్శనము నాట్యదర్శనము 17 ఇష్టమిత్ర గోష్ఠి వినోద క్రీడాసక్తి. మృగశిర - నూతన కార్యనిర్మాణము 12 బంధు దర్శనము ధనలాభము 17 బంధుదర్శనముమధురపదార్థభక్షణము ఇష్టమిత్ర గోష్ఠి స్వేచ్ఛా విహారము.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.

ఈవారము వ్యాకులత్వముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమౌతుంది. లాభప్రదమైన కాలము. సుఖము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని వ్యయము కూడా ద్విగుణీకృతముగానే ఉంటుంది. హానిసూచనలున్నవి. 14 వరకు ముప్పిరిగొన్న సుఖము 14 నుంచి శుభప్రదమయిన కాలము. 16 వరకు భీతి 16 నుంచి సంపత్ప్రదమైన కాలము, 14, 15 వ తేదీలు మంచివి. ఆర్ద్ర - మిత్రజన సల్లాపము, 18 ఇష్టమిత్ర గోష్ఠి ఉత్సాహము 17 బంధు దర్శనము మనోవైకల్యము.

కర్కటకము:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమౌతుంది. లాభప్రదమైన కాలము, కానివ్యయము విడువకుండా ఉంటుంది. పీడ, కలహము, ఆపద ఉండగలవు. 14 వరకు అదృష్టము 14 నుంచి సుఖప్రదమైన కాలము 16 వరకు స్థాన చలన సూచనలు 16 నుంచి భీతి 16, 17 తేదీలు మంచివి. పుష్యమి - స్త్రీ సౌఖ్య హాని, 14 ఇష్టమిత్ర గోష్ఠి అప్రియ వార్తా శ్రవణము. ఆశ్లేష - ప్రాణ మిత్ర వైషమ్యము 14 బంధుదర్శనము చంచల మనస్సు.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము లాభముతో ప్రారంభమై వ్యాకులత్వంతో అంతమవుతుంది. లాభప్రదమయిన కాలము. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని ఆరోగ్యము బాగుండదు నిర్బంధ పరిస్థితి, భేదము, కలహము సంభవించ గలవు. 14 వరకు ఆరోగ్య లక్షణములు, 14 నుంచి అదృష్టము. 16 వరకు వ్యయం. 16 నుంచి స్థానచలనము, 11,12 తేదీలు మంచివి. మఘ- ధనవిషయమై ప్రయత్నము 15 ఇష్టమిత్రగోష్ఠి, ప్రయాణ తొందర. పుబ్బ- రాజకీయ వ్యవహార జయము, 11 ఇష్టమిత్రగోష్ఠి, అరణ్య వస్తు ప్రాప్తి, 15 బంధు దర్శనము, దూరవార్తాప్రసంగము. ఉత్తర-రాజకీయ వ్యవహారజయం, బంధుదర్శనం. ధన వ్యవహారములో ఆలోచన, ఇష్టమిత్రగోష్ఠి, శౌర్యము, 16 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈవారము ధన ప్రాప్తితో ప్రారంభమై వ్యయంతో అంతమవుతుంది. సంతృప్తిదమయిన కాలము. కాని హానిత్రిప్పట, కలహము సంభవించగలవు. అనారోగ్యము, సంతాపము సమకూడుతవి. 14 వరకు ఐశ్వర్యము, 14 నుంచి 16 వరకు ఆరోగ్యము, 16 నుంచి యశము. 16,17 తేదీలు తప్ప అన్నివ తేదీలూ మంచివే. హస్త- మిత్రజన సహాయము, 11 బంధు దర్శనము, ధనప్రాప్తి, 12 ఇష్టమిత్రగోష్ఠి, సాహస కార్యాచరణము, 16 బంధుదర్శనము, జ్యోతిష విద్యా ప్రసంగము, 17 ఇష్టమిత్రగోష్ఠి, కేళి విలాసము. చిత్త- సంగీత-సాహిత్య, సరస-సల్లాపముల యందాసక్తి, 12 బంధు దర్శనము, ధన లాభము, 17 బంధు దర్శనము, సంగీత సరస సల్లాపములు, ఇష్టమిత్రగోష్ఠి, కేళీ లోలత్వము.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము నష్టముతో ప్రారంభమయి లాభంతో అంతమవుతుంది. సంతోషప్రదమయిన కాలము. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. కాని ద్విగుణీకృతమయిన భీతి, హాని, దుఃఖము సంప్రాప్తమవుతవి. 14 వరకు ఇనుమడించిన సంతోషము, 14 నుంచి ఐశ్వర్యము, 16 వరకు ద్విగుణీకృత కార్యజయము. 16 నుంచి ఆరోగ్యము 14,15,16,17 తేదీలు మంచివి స్వాతి- స్వప్రజ్ఞా కార్యాలోచన, 13 ఇష్టమిత్ర గోష్ఠి, శయ్యా భోగము. 17 బంధు దర్శనము, ధనలాభము. విశాఖ- విపరీత భోగము, 13 బంధు దర్శనము, అధిక వ్యయము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. లాభప్రదమయిన కాలము. సంతోషము అవిచ్ఛిన్నముగాఉంటుంది శత్రువులు నశించిపోతారు. కానిఆపదహాని. ధన నష్టము ఉంటని. 14 వరకు అవమానము. 14 నుంచి ద్విగుణీకృత సంతోషము. 16 వరకు దరిద్రదశ. 16 నుంచి జయము. 16,17 తేదీలు మంచివి. అనూరాధ- కించిద్ధనలాభం 14 ఇష్టమిత్రగోష్ఠి, కలసివచ్చిన పని చెడుట. జ్యేష్ఠ- అనవసర ధనవ్యయం. 14 బంధు దర్శనము, పుణ్యకర్మాచరణ.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారము లాభముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. లాభప్రదమయిన కాలం. కాని నష్టం శోకము, కార్యవిఘ్నము, క్లేశము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి 14 వరకు స్త్రీ లాభము. 14 నుంచి అవమానము, 16 వరకు అనారోగ్యం, 16 నుంచి దరిద్రదశ, 11,12 తేదీలు మంచివి. మూల- రాజకీయ వ్యవహార ఆటంకము, 15 ఇష్టమిత్ర గోష్ఠి, శరీర పీడ. పూర్వాషాఢ- మిత్రజన వశకార్యానుకూలత, 11 ఇష్టమిత్రగోష్ఠి, ధన లాభము, 15 బంధు దర్శనము, సంఘంలో గౌరవము. ఉత్తరాషాఢ- యత్నీకృత కార్యదీక్ష, 17 బంధుదర్శనము, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి, అలసట. 16 ఇష్ట మిత్ర గోష్ఠి, ఉల్లాసము.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి అనారోగ్యముతో అంతమవుతుంది. ఆరోగ్యము బాగుండదు. వైరము, హాని, భయము సంప్రాప్తమవుతవి. ఇట్లున్నా లాభము ఎడతెగకుండా ఉంటుంది. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతాన యోగక్షేమములు మేలుగా ఉంటవి. 14 వరకు ఇనుమడించిన భీతి 14 నుంచి స్త్రీలాభము, 14, 15 తేదీలు మంచివి. శ్రవణం- వ్యాపారాది ఉద్యోగమూలక ధనలాభము. 11 బంధు దర్శనము ధనసిక్కచ్చి 12 ఇష్టమిత్ర గోష్ఠి అన్యహాయా పేక్ష 16 బంధు దర్శనము శుభవార్తలను వినుట 17 ఇష్టమిత్ర గోష్ఠి యథేచ్ఛా విహారము. ధనిష్ఠ- స్వాధికారాభివృద్ధి 12 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ 17 బంధు దర్శనము నూతనస్త్రీ సందర్శనము ఇష్టమిత్ర గోష్ఠి స్త్రీ సౌఖ్యము.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

ఈవారము సుఖముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కాని, కలహము, హాని, వైరము, సంతాపము. వ్యసనము సంభవించ గలవు. 14 వరకు క్లేశము 14 నుంచి భీతి 16 వరకు శత్రునాశము 16 నుండి అనారోగ్యము 16, 17 తేదీలు మంచివి. శతభిషం - ప్రయత్నముతో కార్యసాధనము, 13 ఇష్టమిత్రగోష్ఠి మధుర పదార్థ భక్షణము 17 బంధు దర్శనము ధనలాభము. పూర్వాభాద్ర- వంచకులైన మిత్రులవల్ల మోసము 13 బంధు దర్శనము అనవసర ప్రసంగములు.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి-

ఈవారము వ్యయముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. విలువగల సామ్రాజ్యాలు కొంటారు. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని పొరబాటులు, కుటుంభమునకు అరిష్టము, క్లేశము సంప్రాప్తమవుతవి. 16 వరకు ఉత్తమ చాంచల్యము 16 నుంచి శత్రునాశము. 14, 15 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర- విచిత్ర వస్తులాభము 14 ఇష్టమిత్రగోష్ఠి బంధుదర్శనము రేవతి- యత్నీకృత కార్యావిస్వయము, 14 బంధు దర్శనము నష్టద్రవ్యలాభము.

ఆంధ్ర వ్యాయామ శిక్షణ కళాశాల

విజయవాడనుండి సీతానగరానికి మార్చు నిర్ణయం

విజయవాడ, ఆగస్టు 8

గత ఆదివారం నాడు యిక్కడ జరిగిన ఆంధ్ర వ్యాయామ శిక్షణ కళాశాల సర్వసభ్య సమావేశంలో కళాశాలను గుంటూరుజిల్లా సీతానగరంలో కృష్ణానదీ తీరానికి తరలించి "శ్రీమతి అన్నపూర్ణాదేవి వ్యాయామ శిక్షణ కళాశాల" అని పేరుపెట్టడానికి నిర్ణయించబడింది. శ్రీ మాగంటి సీతారామదాస్ అధ్యక్షత వహించారు.

అనుమతి లభించిన వెంటనే వ్యాయామ శిక్షణలో డిప్లొమా కోర్సును ప్రారంభించాలని నిర్ణయించ బడింది.

నిరాయుధీకరణ ఉపసంఘ నివేదిక సమర్పణ

అయితే సమితికి నిర్దిష్టమైన సూచనలేమీ చేయలేదు

న్యూయార్క్, ఆగస్టు 9

ఐక్యరాజ్య సమితి నిరాయుధీకరణ ఉపసంఘం 1957 మార్చి 18 నుండి ఆగస్టు 1 వరకూ 58 సార్లు సమావేశమై తమ తాత్కాలిక నివేదికను సమితి నిరాయుధీకరణ కమిషన్‌కు సమర్పించినది.

ఈ నివేదికలో ముందు మాట, సుంగింపు, సిఫార్సులు ఏవీ లేవు. నిరాయుధీకరణ కమిషన్ దీనిపై ఒక నివేదికను తయారుచేసి ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి సమర్పిస్తుంది.

స్వాతంత్ర్య దినోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 8

ఆగస్టు 15 ఉదయం 7 గంటలకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భములో శ్రీ వెంకటేశ్వరస్వామి మందిరము "సైదాబాద్" లో పతాక ఆరోహణ జరుపబడును.

నేటి రాత్రి నేటి రాత్రి
రోమాంచన ఘట్టములు గల మహత్తర ప్రేమ గాథ.
కలాకార్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారి కానుక.
చేతన్ ఆనంద్ వారి

* అంజలి *

తా॥ నిమ్మి, శీలారమణి, సితార, చేతన్ ఆనంద్, సప్రు ఖుమ్‌కుమ్, రాజ్‌కుమార్.
దర్శకత్వం: చేతన్ ఆనంద్.
దీపక్ మహల్ కమల్ ప్లాజా
హాయిద్రాబాదు. హాయిద్రాబాదు. సికింద్రాబాదు.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥ నేడు 3 ఆటలు: 3-15, 6-0, 9-30 గం॥
ఎక్కువ తరగతులకు అడ్వాన్సు బుకింగ్: ఉ॥ 11-0 నుండి సా॥ 1-0 గం॥ వరకు.
దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

2 వ మహత్తర వారము
జరసామ్ నెతో ఆవో ఖేలియే
మీ అభిమాన పాటను విని ఆనందించండి.

ముక్తి ఫిల్మ్స్
'జనమ్ జనమ్ - కె- ఫేరే'
తా॥ నిరూపరాయ్, మన్‌హర్ దేశాయ్, బి.ఎమ్.వ్యాస్, కృష్ణకుమారి, సతీష్ వ్యాస్, మహీపాల్,
దర్శకత్వం:- మనూ దేశాయ్. సంగీతం:- ఎస్. ఎన్. త్రిపాఠి. లిరిక్స్:- భారత్ వ్యాస్.
ప్రభాత్ హైద్రాబాద్.
నేడు, రెపు 4 ఆటలు: 12-30, సా॥ 3-30, 6-30, 9-30 గం॥
లక్ష్మి - వరంగల్. శారద-నాందేడ్,
Trupi) శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

5 వ మహత్తర వారం
ఉమా పిక్చర్స్ సమర్పించు
" రాజపుత్రి రహస్యం "
తారాగణం: అంజలి, ఎస్ వరలక్ష్మి, ఎమ్. జి. రామచంద్రన్, కన్నాంబ, రేలంగి, యస్ [illegible], టి. ఎ. [illegible]
మినర్వా సికింద్రాబాదు. కమల్ హాయిద్రాబాదు. మార్కం[illegible] వరంగల్
(Trupix) ఫమిరియా రిలీజ్.

మరియొక మహత్తర చిత్రము.
15-8-1957 తేదీ నుండి గొప్ప విడుదల.
నిత్య జీవితములో జరుగుచున్నట్టి అద్భుత ఘట్టములు గల ఉత్తమ సాంఘిక చిత్రము.
నూతనపంథాలో గల ఉత్తమకథానిక, నూతనజీవితము, నూతన ఉద్దేశ్యముల చిత్రించిన
బి. ఆర్. ఫిల్మ్స్ వారి
నయాదౌర్

తారాగణం:-
దిలీప్‌కుమార్, వైజయంతిమాల, అజిత్. నాజ్ ఉస్మాని, జీవన్. మన్‌మోహన్ కృష్ణ, ప్రతిమాదేవి [illegible] హుస్సేన్, ప్రతిమాదేవి, దేశిఖాన్, రాధాకృష్ణ, లాచట్నీస్, మీ అభిమాన హాస్యనట చక్రవర్తి జానీవాకర్.
దర్శకత్వం: బి. ఆర్. ఛోప్రా. సంగీతము: ఒ. పి. నాయర్. లిరిక్స్: సహీర్ లుధియానా.
రెండుథియేటరులయందు 11 తేది ఆదివారము ఉ॥ 11 గం॥ నుండి 1 గం॥ వరకు హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.
ఒకే పర్యాయము:
దిల్‌షాద్ & అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాద్.
15 తేది గురువారము నుండి 18 తేది ఆదివారము వరకు 4 ఆటలు: సా॥ 12-30, 3-30, 6-30, 9-30 గం॥
Trupix. ఆలిండియా కార్పొరేషన్ రిలీజ్.

లేఖావళి

ఆంధ్ర లలితకళా అకాడమీ స్థాపన-కొన్ని సూచనలు

అయ్యా!

ఇప్పటికి కేంద్ర పరిషత్తులు ఆంధ్రశాఖగా ప్రభుత్వ యాజమాన్యాన సాహిత్య అకాడమీ ఈ వారంలో ఏర్పడినది. విమర్శలు, జేజేలు పత్రికల్లో బాహుళ్యంగా వచ్చినాయి. ఇక రాబోయేవి: (1) సంగీత నృత్య నాటక కళా అకాడమీ, (2) లలితకళా అకాడమీలు కదా. 2వ దానికి వివరాలు తెలియవుగాని శ్రీ రామకృష్ణంరాజు (యం. యల్. ఏ. చిత్తూరు)గారధ్యక్షులని విన్నాము.

లలితకళా అకాడమీ విషయంలో చిత్రలేఖనము శిల్పమూ ఇందులో ఉంటవిగదా. అందుచేత ఈ సంస్థసభ్యులు ఎవరు రానున్నారనే విషయంలో దాని కార్యభవిష్యత్తు ఆధారపడి ఉంది. నాకతోచినసూచనలిస్తున్నాను. విద్యామంత్రిగారు, అందుకు సంబంధించిన ఇతరులూ గమనిస్తారని కోరుతున్నాను. ఈరంగంలో విశేషకృషి సల్పిన ఈ క్రిందివారుకూడ సభ్యులుగా చేర్చబడాలని నా విజ్ఞప్తి. (1) గుర్రం మల్లయ్య (మాచెర్ల). (2) శ్రీ పులమాటి శ్యామారావు (అడ్వకేటు, బళ్ళారి), (3) శ్రీ ఎస్. సంజీవదేవ్ (4) శ్రీ అంట్యాకుల పైడిరాజు, ఇట్టివారిని రాబోవు లలితకళా అకాడమీలోనికి గ్రహించి వారి సేవలను ప్రభుత్వం పరిషత్తులకు అందుబాటులో ఉంచాలనడం చాలా సహజమైన కోరిక. సకాలంలో ఈ ఆలోచనలు ఫలించుగాకయని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు
దే. విశ్వేశ్వరరావు

హైదరాబాదు | 9-8-1957

25 వ మహత్తర వారం
నేటి నుండి
నృత్యములు రంగులలో
చూపబడును.

అంజలీ పిక్చర్స్ వారి

సువర్ణ సుందరి
(తెలుగు)

తారాగణం:
* అంజలి,
* నాగేశ్వరరావు,
* రేలంగి,
* రాజసులోచన,
* ఇ. వి. సరోజ,
* గుమ్మడి,
* సి. యస్. ఆర్.
* బాలకృష్ణ.

రాజేశ్వర్
సికింద్రాబాదు.
నేడు సా॥ 2-30, 6-0, 9-30
మరియు
ప్రభాత్
నిజామాబాద్
భ్రమరా థియేటర్.

Trupix.

సిలోన్ రేడియో దారి తొక్కనే తొక్కం

హైబాద్, విజయవాడ స్టేషన్లలో త్వరలో శక్తిమంతమైన ట్రాన్సిమీటర్ల ఏర్పాటు

డా॥ కేస్కార్ విశదీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశమందు సర్వస్వతంత్రమైన బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఎంత మాత్రం సాధ్యపడదని నేడు లోకసభలో తన శాఖ డిమాండ్లపై చర్చకు జవాబిస్తూ రేడియో మంత్రి శ్రీ బి. వి. కేస్కార్ అన్నారు. రేడియోద్వారా వ్యాపార ప్రకటనలు [సిలోన్ రేడియో వలె] ప్రసారం చేయడంకూడా జరుగదని అది ఎందువల్ల లాభసాటికాదో మంచిదికాదో అయన వివరించగా హర్షధ్వనులు చెలరేగాయి.

నేడు శ్రీ కేస్కార్ లోకసభలో కావించిన ప్రసంగం ఆయన మంత్రిత్వ హోయం అంతటా అత్యుత్తమమైనదని యు.పి.ఐ. విలేఖరి వ్యాఖ్యానించాడు.

చర్చ సందర్భంగా శ్రీమతి ఉమా నెహూ్రి ఆలిండియా రేడియోలో పనిచేసేమహిళలకు ఉద్యోగాలుపర్మినెంటు చేయడంలోను ప్రమోషన్లు యివ్వడంలోను రేడియోశాఖ అనుసరిస్తున్న విధానాన్ని విమర్శించి బహుశా సభవారు మంత్రిగారిని పెండ్లాడేటట్లు చేయగలిగితే యీ విధానం తొలగుతుందేమోననుకుంటానని సూచించగా సభంతా గొల్లుమంది. ఆ రోజు త్వరలోనే రావచ్చునని డిప్యూటీ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ అన్నారు. వాస్తవానికి అది ప్రపంచాద్భుతాల్లో ఒకటి అవుతుందని ఉమా నెహూ్రి పేర్కొన్నది. శ్రీ కేస్కార్ ఇతర ఏ శాఖల్లోకన్న రేడియోలోనే ఎక్కువ మంది మహిళలు పనిచేస్తున్నారని తెలిపారు.

ప్రెస్ కౌన్సిల్

మునుపులేని ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటు చేస్తే అది ఎలాఉండాలన్న విషయమై అభిప్రాయ భేదాలున్నాయని అందువల్ల సాధ్యమైనంతగా వాటిని తగ్గించి ప్రెస్ కౌన్సిల్ బిల్లు పార్లమెంటులో ప్రతిపాదింప బడుతుందని శ్రీ కేస్కార్ నేడు చర్చ సందర్భంగా తెలిపారు. బిల్లును ప్రభుత్వం వదులుకోలేదన్నారు కూడా.

ఇండియాలో రేడియోచరిత్రచాలా కొద్ది పాటిదనీ అది సాంస్కృతికవ్యవస్థగానే నిర్వహింపబడుతూ ప్రభుత్వాధీనంలో ఉండాలనీ ఎంతో చరిత్ర గల బి. బి. సి, వ్యాపారులచే నిర్వహింపబడే అమెరికాలోని ఎన్. బి. సి. ల వలె ఏర్పాటు కావడం ఇప్పట్లో సాధ్యం కాదనీ శ్రీ కేస్కార్ ప్రకటించారు. పార్లమెంటు ఆమోదించిన ప్రతి విషయమూ రేడియో ద్వారా ప్రసారం కాగల యోగ్యతను పొందుతుందని కూడా ఆయనఅన్నారు. ప్రసారశాఖ వికేంద్రీకరణ సాధ్యం కాదు గాని ప్రచార విషయంలో రాష్ట్రాలకు అధికారాలిచ్చి ఆరంగాన్ని వికేంద్రీకరించడం జరుగుతున్నదన్నారు.

హైద్రాబాదు, విజయవాడ రేడియో కేంద్రాల్లో ఎక్కువశక్తిమంతమైన ట్రాన్స్‌మిట్టర్‌లు ఏర్పాటుచేయబడుతున్నాయనీ "ఆంధ్రప్రదేశ్ వాణి" త్వరలోనే దక్షిణ భారత మంతటా ప్రసరింపచగలదనీ శ్రీ కేస్కార్ ప్రకటించారు.

రేడియోద్వారా వ్యాపార ప్రకటనలకై కొనక పోవడానికి ఆయనఇలా వివరాలు తెలిపారు.

మనదేశంలో వ్యాపార ప్రకటనలు చాలవరకు విదేశీ కంపెనీలవి. పోగ్రాముల నిర్వహణకు వీటిమీద ఆధారపడితే రేడియో క్రమంగా విదేశస్తుల చేతిలోకి పోతుంది. పరిస్థితి చూసినా కమర్షియల్ బ్రాడ్‌కాస్టింగ్ యీ దేశానికి పనికి రాదని ఆయన అన్నప్పుడు హర్షధ్వానాలు మిన్నంటాయి. అమెరికాలో తప్ప బ్రిటన్ వగైరా మున్నగు పెద్ద దేశాల్లో కూడా వ్యాపార రేడియోలులేవు.

రేడియో సిలోన్ సమస్య

మనకక్కడ రేడియో సిలోన్ సమస్య ఉన్నట్లే లక్షెంబర్గు, మొనాకో రేడియోల సమస్య ఐరోపా దేశాలకున్నప్పటికి సిలోన్ రేడియోలాగా ఆలిండియా రేడియోను మార్చాలన్నటువంటి సూచన ఆ దేశాల్లో అక్కడి ప్రభుత్వాలకు ఎవరూ చేయలేదు. సిలోన్ రేడియో తన వ్యాపారప్రకటనలను పూర్తిగా ఇండియాకే పరిమితం చేసి రెడు మార్గాన్ని సృష్టిస్తున్నది. సిలోన్ ప్రభుత్వానికి యీ విషయం తెలిపాం. సా॥ 5-30 తర్వాత సిలోన్ భాషలో ప్రసారాలు అనుమతింపబడవు కనుక ఇక మనదేశం వారికోసమన్నట్లుగా ఆ రేడియో వ్యవహరిస్తున్నది. సిలోన్ రేడియో ప్రోగ్రాములు వ్యాపార ప్రకటనలుగాని పోగ్రాములుకానేకావు. వాటినేఎక్కువ వింటున్నారనడంఒప్పుకోను, పసిపిల్లలువింటారేమో. రేడియో సిలోన్‌కు జవాబుగా బహుశా సెప్టెంబరు నుండి శక్తిమంతమైన ట్రాన్స్‌మీటర్లపై చక్కని ఆలిండియా వెరైటీ పోగ్రాముల్ని ప్రసారం చేయబోతున్నాం.

కోత ప్రతిపాదనలన్నీ వీగిపోగా డిమాండ్లు ఆమోదింప బడ్డాయి.

హయిదరాబాదు ఉపాధ్యాయ సంఘం

మెట్రిక్ మరియు ప్రాంతీయ భాషల పరీక్షలలో చేరు ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణ తరగతులు

హైద్రాబాదు, ఆగస్టు 9

హయిద్రాబాద్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ నగరశాఖ పక్షాన 1958 మార్చిలో జరుగు హెచ్.ఎస్.సి. పరీక్షలలోను అక్టోబరు 1957 లో జరుగు తెలుగు ప్రాంతీయ భాషల పరీక్షలలోను చేరు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతు లేర్పాటు చేయబడుతున్నవి. ఈ తరగతులు నగర శాఖా కార్యాలయము (సెంట్రల్ ప్రైమరి స్కూలు) గోషామహలు) న ఆగస్టు 21 నుండి ప్రారంభించబడును. ప్రతి రోజు సాయంత్రం 6-30 నుండి 8-30 వరకు జరుగగలవు. ఈ తరగతులలో చేరదలిచిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు తమ పేర్లను వెంటనే అబ్దుల్ మజీద్ నగరశాఖకార్యదర్శి సెంట్రల్ ప్రైమరీస్కూలు, గోషామహాల్ వద్ద చేర్పించ గలరు.

నిజాం ఫర్మానా ఫోర్జరీ కేసు

షెర్మన్ అపీలు విచారణ వాయిదా

సికింద్రాబాద్, ఆగస్టు 9

నిజాం ఫర్మానా ఫోర్జరీ కేసులో ఆరుమాసాల కఠిన శిక్ష, రు. 500 జరిమానా హైద్రాబాద్ జిల్లా మేజిస్ట్రేటుచే విధించబడినన్న "నయాజిందగీ" ఉర్దూపత్రికాసంపాదకుడు ప్రొ॥ కె.ఎన్. షెర్మన్ ఈ కేసును పరిశీలించడానికి మరికొంత సమయం కావాలని పెట్టుకొన్న అపీలుపై విచారణను ఉభయ నగరాల జిల్లా మరియు సెషన్సుజడ్జి శ్రీ షర్ఫుద్దీన్ అహ్మద్ ఆగస్టు 29 వ తేదీకి వాయిదా వేశారు.

నిజాం తనసర్వాఖాస్‌లోని హిందూ ఉద్యోగుల్ని తొలగిస్తూ ఉత్తర్వు చేసినట్లు ఒకఫోర్జరీ ఫర్మానాను ప్రొఫెసర్ షెర్మన్ ప్రచురించినట్లు ఆరోపించి అతనిపై నేరం మోపడం పాఠకులకు విదితమే.

ముద్దాయి తరఫున శ్రీ కె. జనార్దన రెడ్డి అడ్వొకేట్ వాదిస్తున్నారు.

ఆర్థికమంత్రి పర్యటన

హైద్రాబాద్, ఆగస్టు 9

ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాల రెడ్డి ఆగస్టు 10వ తేదీన జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడకు బయలుదేరి వెళ్ళి అక్కడనుండి గుడివాడకు వెడుతారు. ఆయన తిరిగి విజయవాడవచ్చి ఆంధ్రల యోలాకళాశాలను సందర్శించి సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సన్మాన సభలో పాల్గొంటారు. 12వ తేదీన ఆయన రాజమండ్రివచ్చి అక్కడనుండి రామచంద్రపురం వెళ్ళి జిల్లాపంచాయితీ సమావేశంలో పాల్గొంటారు. కాకినాడలోకూడా పర్యటించి ఆగస్టు 15న రైలులో హైద్రాబాదుకు తిరిగి వస్తారు.



త్రిభువన్ రాజపథం: "నేపాల్-భారతదేశాల" చరిత్రలో నూతన శకారంభం

నేపాల్-భారతదేశాలను కలిపే 72 మైళ్ళ పొడవుగల తొలి జాతీయ రహదారి-త్రిభువన్ రాజపథం-నిర్మాణాన్ని సైనిక దళం ఇంజనీర్లు పూర్తి చేయడంతో నేపాల్-భారతదేశాల చరిత్రలో నూతన శకం ప్రారంభమైనది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సైనిక ఇంజనీర్లు సాధించిన ఘన కార్యాలలో ఈ రహదారి నిర్మాణం ఒకటి.

ఈ రహదారిని నేపాల్ రాజు త్రిభువన్‌కు అప్పగించి, సైనిక దళం ఇంజనీర్లు 1957-15 వ జూలై నాటికి భారతదేశానికి తిరిగి వచ్చారు.

ఈ రహదారికి కీర్తిశేషులైన త్రిభువన్ రాజు పేరు పెట్టబడింది ప్రపంచంలోని అతి సుందరమైన రహదారులలో యిది ఒకటి. ఈ రహదారి నేపాలు రాజధాని అయిన ఖట్మాండును, భారత సరిహద్దులోని రాక్సాల్‌ను కలుపుతున్నది. అయితే ఖట్మాండునుంచి రాక్సాలుకు 140 మైళ్ల దూరం వున్నది. ఇందులో త్రిభువన్ రాజపథం పొడుగు 72 మైళ్లు. సామాన్య వేగంతో మోటారు కార్లు 9, 10 గంటలలో ఈ ప్రయాణాన్ని పూర్తి చేయవచ్చును.

1955 మే నెలకు పూర్వం ఖట్మాండూనుంచి బయట ప్రపంచానికి రహదారి సౌకర్యాలు లేవు.

ఖట్మాండూకు మొదటి వైమానిక మార్గం 1951 లో నెలకొల్పబడింది. భారత సైనిక ఇంజనీర్లు 1951 లో నేపాలు వెళ్ళి, ఖట్మాండూకుపై మైళ్ళ దూరంలోగల గాచర్ వద్ద ఒక తాత్కాలిక విమాన కేంద్రాన్ని నెలకొల్పారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన సైనిక దళం ఇంజనీర్లు పూర్తిగా నిర్వహించిన భారీ సివిల్ ఇంజనీరింగు పోజెక్టులలో యిది మొదటిది.

సైనిక దళం ఇంజనీర్లు హిమాలయా పర్వతాలను జయించి, కొండలను భేదించి, మహా భారత్, చంద్రగిరి శ్రేణులపై 7000 నుంచి 8000 అడుగుల ఎత్తున ఈ రోడ్డును నిర్మించారు.

1 వ చిత్రం:- త్రిభువన్ రాజపథం ధాన్ కోటకు చీలిపోయే టైన్సీ దోళ్ళవద్దగల రోడ్డుమీద పయాణం చేస్తున్న శకటాలు. 2 వ చిత్రం:- ఇండియా-నేపాల్ రహదారి నిర్మాణంతోపాటు సైనిక ఇంజనీర్లు గాచర్ వద్దగల తాత్కాలిక విమాన కేంద్రం స్థానంలో శాశ్వత కేంద్రాన్ని నిర్మించారు. ఈ కేంద్రంలోని రన్ వే పొడవు 1250 గజాలు, వెడల్పు 46 గజాలు. డకోటా విమానాలు యిక్కడ దిగవచ్చును. నిర్మాణంలో వున్న విమానాశ్రయాన్ని చూపుతున్న దృశ్యం.

స్వాతంత్ర్య సమర శతవార్షికోత్సవములు

ఉపాధ్యాయులకు విజ్ఞప్తి

హైద్రాబాద్, ఆగస్టు 9

హైద్రాబాద్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి ఉపాధ్యాయులకు క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:

భారతీయులు నేటికి సరిగా నూరెండ్ల క్రితము ప్రథమ స్వాతంత్ర్య సమరభేరిమ్రోగించినారు. ఆసమరశతవార్షికోత్సవాలు ఆగస్టు 15, 16 తేదీలలో దేశవ్యాప్తంగా ఘనంజరుపుకొంటున్నాము. ఉపాధ్యాయుడు స్వాతంత్ర్య సమరంలో నిశ్శబ్దంగా అదృష్టంగానే సముచితమైన పాత్ర నిర్వహించినాడు. తన పాత్రను ఉపాధ్యాయుడు మొదటగుర్తించాలె. తర్వాత ప్రజల గుర్తుకు తేవాలె. హైదరాబాదు రాష్ట్ర ఉపాధ్యాయసంఘ శాఖలన్నీ ఈ ఉత్సవాలను ఆగస్టు 15 నుండి 21 వరకు ఏనాడైనా మహోత్సాహంతో జరుపగలరు. ప్రభుత్వం, పాఠశాలలు, ప్రజలసంస్థలు, అందరూ ఈఉత్సవాలు జరుపుతున్నారు. ఉపాధ్యాయులు వాని లో పాల్గొనవలసియుండును. కావున తమ కార్యక్రమము ఇతరుల కార్యక్రమమునకు ఆటంకం కాకుండ వారుకూడా పాల్గొనేటట్లు జరుపగలరు. ఉత్సవ కార్యక్రమానికి సంబంధించిన కొన్నిసూచనలు దిగువయీయబడినవి. వానిని దృష్టిలో చూచుకొంటమ కార్యక్రమాన్ని శాఖలు సిద్ధని చేసుకోగలవు. ఉత్సవాంతంలో ఉత్సవములు జరిపిన స్థాయిని గురించిన నివేదిక క్రింది కార్యాలయానికి పంపగలరు.

కార్యక్రమ సూచనలు

1. ప్రభాత ఫేరీలు, ఊరేగింపులు, సభలు, సమావేశాలు. 2. స్వాతంత్ర్య సమర చరిత్ర- ఉపన్యాసాలు, చర్చలు, కరపత్రాలు మున్నగువాని ద్వారా దాని ప్రచారము. 3. నాటకాలు, బుర్రకథలు, హరికథలు, కవి సమ్మేళనాలు మున్నగు సాంస్కృతిక కార్యకలాపాలు, 'ఝాన్సీలక్ష్మీబాయి, అను ఒక నాటకం తెలుగులో ఉంది. కొన్ని యథాతథంగాగాని సంక్షిప్తరూపంలోగాని ప్రదర్శించవలెను. 4. పౌరధర్మాలు, మన రాజ్యాంగం ప్రకారం భారతీయుల ప్రాథమిక హక్కులను గురించిన ప్రచారం విరివిగా. 5. దిగువ అంశాలపై ఉపన్యాసాలేర్పాటు చేయవచ్చును.

1. జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర, 2. సంఘంలో ఉపాధ్యాయుని స్థానం నెట్లు పెంచనగును. 3. ఆధునిక సమాజంలో ఉపాధ్యాయుని స్థానం, 4. బాలుని- బాలిక- శారీరక, మానసిక, ఆత్మశక్తుల నెట్లా పెంపొందించనగును. 5. ఉపాధ్యాయునిస్థితికోన్నతిఎట్లుసాధించనగును, 6 వివిధములైన సహకార పద్ధతుల ద్వారా ఉపాధ్యాయులఆర్థికాభివృద్ధి. 7. ఉపాధ్యాయులలో సోదరభావం పెంపొందించుటలో ఉపాధ్యాయుల క్లబ్బుల పాత్ర. 8. ఆటలు, వ్యాసరచన, వక్తృత్వపుపోటీలు.

ఉపాధ్యాయులకు వక్తృత్వపు పోటీ

ప్రథమ భారత స్వాతంత్ర్య సమరశత వార్షికోత్సవాల సందర్భమున ఉపాధ్యాయసంఘం పక్షాన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయినులకు నగరంనవక్తృత్వపుపోటీ ఏర్పాటుచేయబడినది. ఈ పోటీ 14 వ ఆగస్టు 1957 నాడు (బుధవారం) సాయంత్రం 6 గంటలకు జరుగగలదు. పోటీజరుగుస్థలముప్రత్యేకలేఖ్యా రాత్వరలో తెలుప బడును. పోటీలో పాల్గొనదలచిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు తమతమ పేర్లను దిగువ అడ్రసుపై పంపగలరు. కావలే భాషలో మాట్లాడదలచినదియు వివరింపగలరు. ఇంగ్లీషు, తెలుగు, హిందూస్థానీ మూడింటిలోదేనిలోనైన పోటీ చేయవచ్చును. ప్రథమ, ద్వితీయ గణ్యులకు బహుమానము లొసంగబడును. ఉపాధ్యాయు లధికసంఖ్యలో చేరి, విజయవంతము చేయగలరని ప్రార్థన.

హాప్పీన్‌హుసేన్ సమావేశ కర్త, (ప్రధానోపాధ్యాయుడు, మిడిల్ స్కూలు, మొగల్‌పుర)

హైద్రాబాద్, ఆగస్టు 8

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో గవర్నర్ శ్రీ భీమసేన్ సాచార్, శ్రీమతి లలితా సాచార్ ఆగస్టు 15వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాజభవనంలో విందు చేస్తారు.

ఆంధ్రల్యాండ్ స్వాధీనం చట్టం

హరిజనులకు యిండ్లస్థలాల వినియోగించాలని ఉత్తర్వు

హైదరాబాదు, ఆగస్టు 9

హరిజనులకు యిండ్లస్థలాలను కల్పించడానికి గాను ఆంధ్రభూమి స్వాధీనం చట్టంలోని అవకాశాల్ని వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగులకు ఉత్తర్వు చేసినట్లు తెలుస్తున్నది.

హరిజనులకు చాలగ్రామాలలో గృహవసతి సౌకర్యాలు లేకపోవడం వలనఈచర్యకైకొనబడినట్లుతెలుస్తుంది

సెంట్రల్ రైల్వే

బొంబాయి- సికింద్రాబాద్ మధ్య ఏర్‌కండిషన్డ్ సర్వీస్

బొంబాయి- సికింద్రాబాద్‌ల మధ్య వారానికి మూడు పర్యాయములు నడుచు త్రికోచ్‌లో ఏర్‌కండిషన్డు ఏర్పాట్లు చేయబడినవి.

ఏర్‌కండిషన్డు ఏర్పాట్లు కలిగియున్న ఈ త్రికోచ్‌ని 11 డౌన్/12 అప్ బొంబాయి- మద్రాసు ఎక్స్‌ప్రెస్‌కు బొంబాయి-వాడిమధ్య తగిలించబడును. మరియు 331/డౌన్/332 అప్ వాడి- సికింద్రాబాద్ ఫాస్టుప్యాసింజరుకు వాడి-సికింద్రాబాద్ స్టేషనుల మధ్య కలుపబడును.

ఏర్‌కండిషన్డు ఏర్పాటుగల కోచి బొంబాయి వి.టి. నుండి ప్రతిమంగళవారము గురువారము మరియు ఆదివారములలోను మరియు సికింద్రాబాద్ నుండి ప్రతి మంగళవారము, శుక్రవారము మరియు ఆదివారము లందు నడుపబడును.

బొంబాయి - ఢిల్లీ నగరములలో ప్రేక్షకుల మన్ననలనందుకొన్న మహత్తర చిత్రం.

15-8-57 నుండి గొప్ప విడుదల.

లైట్ & షేడ్స్
గేట్ వే ఆఫ్ ఇండియా



కా॥ మధుబాల, భారత్‌భూషణ్, ప్రదీప్‌కుమార్, జానీవాకర్, చంద్రశేఖర్, సుందర్, టానీవాకర్, ఓంప్రకాష్, భగవాన్.
నిర్మాత, దర్శకుడు. ఓంప్రకాష్.
సంగీతం, మదన్ మోహన్.

జమ్‌ఖండ్ మహల్
హైద్రాబాదు.
15 గురువారము నుండి
19 సోమవారము వరకు 4 ఆటలు.
12-30, 3-30, 6-30, 9-30 గం॥

మినర్వా
సికింద్రాబాదు.
15 గురువారము నుండి
19 సోమవారము వరకు 3 ఆటలు:
సా॥ 3-30, 6-30 మరియు 9-30 గం॥

"గేట్‌వే ఆఫ్ ఇండియా" కార్యక్రమము ప్రతిబుధవారము సా॥ 9-0 గం॥ ప్రతి ఆదివారము సా॥ 9-45 గం॥ కు రేడియో సిలోన్ ద్వారా వినండి.
(హాన్స పిక్చర్స్ విడుదల) (Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి
అన్ని ప్రేక్షకులచే క్రిక్కిరిసి పోవుచున్న వి. పోటీచేయ

దర్శకత్వము.... సార్వభౌమ & అమానుల్లా
(తెలుగు)
తారాగణం:- శ్రీరంజని- కృష్ణకుమారి- అమర్‌నాథ్- రమణారెడ్డి- పాలన్.
ఒకే పర్యాయము:-
ప్యారమౌంట్ సికింద్రాబాదు. రహత్ హైద్రాబాదు
మార్కండేయ వరంగల్.
నేడు 3 ఆటలు: సా॥ 2-30, 6-0 మరియు 9-30 గం॥
కర్నాటక్ ఫిలిమ్స్ రిలీజ్.
(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి
మాడరన్ థియేటర్స్ వారి
'వీరకంకణం'
(తెలుగు)
కా॥ యన్. టి. రామారావు, జమున, గిరిజ, గుమ్మడి, రేలంగి.
అమర్ టాకీస్ - చిలకలగూడ,
పూర్ణా రిలీజ్.
(Lima)

Edited Printed and Published by N. Narothm Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad.